ప్రజాశక్తి

Vol. 7, no. 13

(Sept. 26, 1945)

బెజవాడ, 1945

Record no. 683

Prajāśakti

Vol. 7, no. 13

(Sept. 26, 1945)

Bejavāḍa, 1945

Record no. 683

Regd. No. M. 4486 0.2.0

ప్రజాశక్తి

సంపుటి 7 బుధవారం 26-9-45 సంచిక 13

ఇది దేశారిష్టక మార్గం



వర్కింగ్ కమిటీ తీర్మానాలపై

పి. సి. జోషీ విమర్శ

మూడు సంవత్సరాల తరువాత కాంగ్రెసు ఈనాడు తిరిగి చట్టసమ్మతమైన సంస్థగా సమావేశమయింది. ఈ మూడు సంవత్సరాల్లోను ప్రపంచంలో చరిత్రాత్మకమైన మార్పులు జరిగాయి. ఈనాడు ప్రపంచం ఎలాగుంది? అందులో మనస్థానం ఎక్కడ? భారతదేశం ఇంకా పరిష్కారం కాని ఒక పెద్ద సమస్యగానే ఉండిపోయిందేమి? ప్రధానమైన ఉన్నత స్థానాన్ని ఆక్రమించి, ప్రపంచ భవిష్యత్తుకు రూపం దిద్దడంలో తన విద్యుక్త ధర్మాన్ని నెరవేర్చడం లేదేమి? మన జన్మహక్కయిన స్వాతంత్ర్య గమ్యస్థానానికి పురోగమింపజేయగల మార్గమేది? ప్రతివారి మనసుకు ఈ ప్రశ్నలు తడుతున్నాయి. మన ప్రధాన రాజకీయ సంస్థ యొక్క నాయకత్వం వీటికి సూటిగా సమాధానాలు చెప్పవలసిన అవసరం ఉంది. కాని జరిగినదేమిటి? ఈనాయకత్వం తయారుచేసిన తీర్మానాల్లో నూతన పంథా ఏమీలేదు. పరిస్థితులను సరిగా పర్యాలోకించలేదు. అందులోనూ నవీన దృష్టి ఏకోశానా లేదు. అంతేకాదు. ఇదివరకు కాంగ్రెసు దృక్పథంలో ఏ మాత్రమయినా అభివృద్ధికరమైన ఛాయలుంటే, ఇప్పుడీ తీర్మానాల్లో అవి మటుమాయమవుతున్నాయి.

సామ్రాజ్యవాద పోటీల ద్వారా భారత స్వాతంత్ర్యమట

మొదటి తీర్మానంతో చాల న్యాయమైన వాంఛలను ఉద్ఘాటించారు: "భారత స్వాతంత్ర్యాన్ని నిస్సంకోచంగా అంగీకరించాలి. శాంతి స్వాతంత్ర్యాలతో కూడుకున్న నూతన ప్రపంచ నిర్మాణంలో ఇతర మిత్ర రాజ్యాలతోపాటు సరిసమాన హోదాపై పాల్గొనగల స్వతంత్ర దేశంగా భారత దేశాన్ని గుర్తించాలి."

ఈ యుద్ధకాలంలో ప్రపంచమంతా ఫాసిస్టు బానిసత్వ ప్రమాదాన్నెదుర్కొంది. నేడాయుద్ధం జయప్రదంగా అంతమయింది. ఇందుకు మనం సంతోషించాలా? విచారించాలా? కాంగ్రెసు వర్కింగు కమిటీ తీర్మానాలనుబట్టి మనం ఏమనుకోవలసివస్తుంది? 'తక్కిన యుద్ధాల్లాంటిదే ఇది కూడాను. ఇన్నాళ్లకు ఆ భీభత్సాలంతమయాయి - హమ్మయ్య!' అంతే.

అయితే ఈ యుద్ధం ముగియడంవల్ల ఏర్పడిన పరిస్థితులేమిటి? 'శాంతి, స్వాతంత్ర్యాల కాటపట్టయిన నూతన ప్రాపంచిక వ్యవస్థను' నిర్మించగల అవకాశాలు కలిగాయా? కాంగ్రెసు తీర్మానంలో ఈ ప్రశ్నకు సమాధానం ఎక్కడా కనబడలేదు. ఈ తీర్మానం 1942 ఆగస్టు తీర్మానంలోని ఆశయాలనే తిరిగి పేర్కొంది. కాని ఆగస్టు తీర్మానం, ప్రపంచం రెండు పక్షాలుగా చీలిందనే సత్యాన్నయినా గుర్తించింది. గుర్తించి ఒక పక్షాన్నెదుర్కొంటూ, రెండోపక్షంపట్ల తన సానుభూతి సహకారాలను ప్రకటించింది. మనం సానుభూతి తెలిపినపక్షం విజయం పొందింది- రెండవది నాశనమయింది. అయితే ఈ విజయాన్ని సాధించడంలో మనం చేసిన సాయమేమిటి? తోటి దేశాలలో మన స్థానం మనయొక్క చర్యలనుబట్టే వుంటుంది. ఆయా జాతుల స్థితిగతులను, విశ్వకుటుంబంలో వాటి స్థానాలను నిర్ణయించేది ఈ సూత్రమే. ఈ చిన్న సత్యాన్నైనా మనం గుర్తించి యున్నట్లయితే, మనం యీనాడు ఈస్థితిలో ఉండేవాళ్లం కాము. అంతేకాదు. ఆగస్టు తీర్మానంలోని పరస్పర వైరుధ్యాన్ని అనాడే గుర్తించేవాళ్ళం. ఏపక్షంపట్లనైతే సానుభూతి ప్రకటించామో ఆపక్షం యొక్క సమర సన్నాహాలకే భంగం కలిగించడం కూడదని అనాడే గుర్తించేవాళ్ళం. బ్రిటిష్ సామ్రాజ్యవాద బానిసత్వపు టంధకారంలో పడి కాంగ్రెసు నాయకులానాడు (1942 ఆగస్టు) సరియైన మార్గం చూడలేకపోవడంవల్ల ఈనాడు దేశం ఇంకా బానిసత్వంలో మ్రగ్గవలసి వచ్చింది. అంతేకాదు నేటి పరిస్థితుల్లో కాంగ్రెసుకు చుక్కాణి (మిగతా 2 వ పేజీలో)

ప్లానులో ఏముంది? భారతదేశాన్నంతటినీ హిందుస్థాన్, పాకిస్తాన్, ప్రిన్సిస్తాన్ (ప్రిన్సిస్తాన్ అంటే, సంస్థానాధిపుల రాజ్యం) అనే మూడు భాగాలుగా విభజించి, "బ్రిటిష్ ఏజన్సీ స్టేట్" అనే పేరుతో సామ్రాజ్యవాదులు ఏకచ్ఛత్రాధిపత్యం చెలాయిస్తారు.

కాబట్టి, వైస్రాయి ప్రకటనానంతరం ఒకే ఒక సమస్య మన దేశాన్ని ఎదుర్కొంటూంది అది యేమంటే: బ్రిటిష్ అభివృద్ధి నిరోధకులు తమ ప్లానును ఇండియాలో ప్రవేశపెట్టేటట్లు అవకాశమీయడమా? లేక, ప్రధాన రాజకీయ పక్షాలు కలిసి, స్వయంనిర్ణయ సూత్రాన్ని గుర్తించి, భారతీయులందరికీ స్వాతంత్ర్య ప్రజాస్వామ్యాన్ని చేకూర్చగల ప్లానును తయారు చేయడమా.

సామ్రాజ్యవాదుల యీ ప్లానును కాంగ్రెసూ, ముస్లిం లీగూ, భగ్నంచేయడానికి అవకాశమెంతో ఉంది. రెండు సంస్థలూ రాజ్యాంగ నిర్మాణసభ విషయంలో ఒక అంగీకారానికి రావాలి. దేశానికంతకూ ఒకే రాజ్యాంగ నిర్మాణసభ కాకుండా, వివిధ ప్రాంతాలకు వేర్వేరు రాజ్యాంగ నిర్మాణసభ లేర్పరచుట కంగీకరించాలి; ఇప్పుడున్న బ్రిటిష్ ఇండియన్ రాష్ట్రాల సంస్థానాలే ప్రాతిపదికగా ఉండనక్కరలేదు. ఉభయ పార్టీలకూ అంగీకారమైన ప్రాంతాలేవేవో, ముందుగానే తెలియచేస్తూ, ఒక ఒడంబడికకు రావాలి. అలాంటి ప్రాంతాల్లో ఏర్పడవలసిన రాజ్యాంగ నిర్మాణ సభలకు ప్రతినిధుల్ని వయోజన వోటింగు పద్ధతిపై ఎన్నుకొని పంపాలి. ఇట్టి ఒడంబడిక వత్రంతో కాంగ్రెసూ, ముస్లిం లీగూ బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఎదుర్కోవాలి. అప్పుడు భారతదేశం స్వపరిపాలనాధికారంగల వివిధ జాతుల యూనియన్‌గా అభివృద్ధి చెందుతుంది. స్వతంత్ర భారత నిర్మాణానికి యిదే చక్కని మార్గం.

— పి. సి. జోషీ

సంపాదకీయం

బూటకపు ప్రకటన

భారతదేశ సమస్యపై లేబర్ ప్రభుత్వం మొన్ననే ఒక ప్రకటన గావించింది. బ్రిటిష్ ఎన్నికలలో లేబర్‌పార్టీ చేసిన వాగ్దానాలకూ, బ్రిటిష్ కార్మిక ప్రజల కోర్కెలకూ, యిది ప్రత్యక్ష విరుద్ధంగా ఉంది. భారత ప్రతిష్ఠంభనను పరిష్కరించవలసిందనీ, భారతీయుల స్వాతంత్ర్య వాంఛను గుర్తించవలసిందనీ, బ్రిటిష్ కార్మికులు తమ ప్రభుత్వంపై గావిస్తూ వచ్చిన ఆందోళనను యీ ప్రకటన త్రోసిపుచ్చింది.

లేబర్ ప్రభుత్వం తరపున వైస్రాయి గావించిన ప్రకటన మన దేశంలో వివిధ పక్షాలవారు కోరే స్వాతంత్ర్యవాంఛను గుర్తించడంలేదు సరికదా, 1942 లో బ్రిటిష్ ప్రభుత్వం చేసిన ప్రకటననే (క్రిప్సు ప్రతిపాదనలు) యిప్పుడు తిరిగి ప్రవేశపెట్టడానికి నిశ్చయించుకున్నట్లు కనబడుతోంది. అన్ని పార్టీలవారూ క్రిప్సు ప్రతిపాదనలను వ్యతిరేకించిన విషయం అందరికీ తెలుసు.

ఈ కొత్తప్రతిపాదనలలోని ముఖ్యాంశాలేమిటి? ఎన్నికలు పూర్తిఅయిన వెంటనే వివిధరాష్ట్రాలలో ప్రజాప్రతినిధులు మంత్రిపదవుల్లోకి వస్తారు. అదేసమయంలో, వైస్రాయి మన ప్రధానమైన రాజకీయపక్షాల సపోర్టు ఉన్న కేంద్రకార్యనిర్వాహకవర్గాన్ని యేర్పాటు ప్రయత్నిస్తారు. తరవాత భారతదేశంతో బ్రిటిష్ ప్రభుత్వం ఒక ఒడంబడిక కూడా చేసుకునేందుకు సన్నాహాలు జరుగుతాయని ఆ ప్రకటనలో ఉంది. అంటే, మనదేశానికి సంపూర్ణస్వాతంత్ర్యం ఇచ్చివేసేటట్లు సామ్రాజ్యవాదులు భ్రమలు కల్పిస్తున్నారన్నమాట.

సంపూర్ణ స్వపరిపాలనగల భారతదేశానికి కొత్త రాజ్యాంగం అమల్లోకి వచ్చేటందుకు ఒక రాజ్యాంగ నిర్మాణ సభ కూడా ఏర్పడుతుందని వైస్రాయి ప్రకటనలో ఉంది. కాని, దాని నిర్మాణం ప్రజాస్వామ్య సూత్రాల కనుగుణ్యంగా లేదు. మొదటి విషయం: యుక్తవయస్కులందరికీ వోటింగు అధికారం ఉండదు. సంస్థానాల తరపున నామినేటెడు ప్రతినిధులే ఉంటారు. ప్రజాప్రతినిధులు ఉండరు. వివిధ రాష్ట్రాలకు స్వయంనిర్ణయహక్కు ఎలా అమల్లోకి వస్తుందో సూచించే కార్యకలాపం కూడా ప్రజాస్వామ్య సిద్ధాంతాలకు వ్యతిరేకంగాను, న్యాయవిరుద్ధంగాను ఉంది.

ఈ ప్రతిపాదనలను 1942 లో కాంగ్రెసూ, ముస్లిం లీగూ, వ్యతిరేకించిన విషయం ప్రతివ్యారికి తెలుసు. అవి అమల్లోకి వస్తే, భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యమూ సిద్ధించదు. ముస్లిం జాతులకు పాకిస్తానూ లభించదు. అందువల్ల ఆ పాత ప్రతిపాదనలే, ఏమీమార్పులు లేకుండా, తిరిగి ప్రవేశపెట్టడం అంటే అర్థం, వివిధ రాజకీయ పార్టీలమధ్య ఐక్యత తీసుకువచ్చే ఉద్దేశం బ్రిటిష్ పాలకవర్గానికి లేనట్లు స్పష్టమవుతుంది. విభజించి పరిపాలించే సామ్రాజ్యవాద పాలసీకి అనుగుణ్యంగా, ఒకపార్టీ మీద మరొక పార్టీని ఎక్కించడానికి ఇప్పుడు కూడా ప్రయత్నిస్తున్నారన్నమాట.

ఈ ప్రకటన ద్వారా భారతీయులందరినీ ప్రభుత్వం అవమానించదలచుకొంది. కాంగ్రెసునీ, ముస్లింలీగునీ కూడా దెబ్బ కొట్టదలచింది. అయితే, ఇది మనలో మనకున్న అనైక్యత యొక్క ఫలితం తప్ప మరొకటి కాదు.

దీన్ని మనం అంగీకరిస్తే, కాంగ్రెసు కోరుతూన్న సంపూర్ణ స్వాతంత్ర్యంగాని, ఐక్యభారతదేశంగాని, లభించదు. ముస్లింలీగ్ ఆశయమైన పాకిస్తానూ సిద్ధించదు. ఎన్నికలు పూర్తికావడంతోనే కాంగ్రెసూ, ముస్లింలీగూ, తమతమ ఆశయాల కనుగుణ్యంగా యీ ప్రకటనలో కొన్నిమార్పులు చేయించుకోడానికి ప్రయత్నిస్తాయి. ఉదాహరణకు, కాంగ్రెసు తాత్కాలిక కేంద్రప్రభుత్వంలో చేరి, దేశానికంతకూ ఒక రాజ్యాంగ నిర్మాణ సభను యేర్పర్చ ప్రయత్నిస్తుంది. ముస్లింలీగు కేంద్రప్రభుత్వంలో చేరకుండా, రెండు రాజ్యాంగ నిర్మాణసభలు కావాలని ఆందోళన చేస్తుంది. ఇలా యీ రెండు సంస్థలమధ్య హోరాహోరీ పోరాటం ప్రారంభమవుతుంది. దీన్ని బ్రిటిషు అభివృద్ధినిరోధకులు అవకాశంగా తీసుకొని, కూప్లెండ్ అనే టోరీ ప్రొఫెసరు తయారుచేసి ఉంచిన ప్లానును మన దేశంమీద రుద్దుతారు. అందుకు లేబరు ప్రభుత్వాన్ని ఒత్తిడి చేస్తారు. ఈ కూప్లెండ్

నేటిప్రపంచము: వర్కింగుకమిటీ దృష్టి

(మొదటి పేజీ తరువాయి) వట్టదోచా కూడా ఈనాడు ఆవిర్భవించిన నూతన ప్రపంచాన్ని గుర్తించలేనంత అంధత్వంలో ఉంది నాయక వర్గం.

నేటి ప్రపంచంలో కాంగ్రెసు దృష్టికి కనబడుతున్నదంతా ఏమిటి? "సామ్రాజ్యవాద శక్తులమధ్య పోటీలు"—అటందాంములే! ఈ దృక్పథాన్నే అనుసరించదలుచుకుంటే, "మా స్వాతంత్ర్యాన్ని గుర్తించండో" అని ఇక మొరపెట్టుకోవడం దేనికి? ప్రపంచంపై పెత్తనం సామ్రాజ్యవాదులదే అని నమ్మినట్లయితే జాతీయ నాయకులు అటువైపు చూడడం నిష్ప్రయోజనం కదా?

"ప్రపంచ ప్రజాస్వామిక శక్తులం"టూ నెహ్రూ పండితుడు ఎంతగానో చెబుతూ వచ్చాడే - ప్రతి కాంగ్రెసు తీర్మానంలోనూ వాటి ప్రసక్తి ఉండేలా చూస్తువచ్చాడే - ఈ నాడు కాంగ్రెసునాయకుల దృష్టిలో ఆప్రపంచ ప్రజాస్వామిక శక్తులు ఏమయినట్టు?

ఇంతవరకు, అంతర్జాతీయ పరిస్థితులపై కాంగ్రెసు చేసిన ప్రతి తీర్మానంలోను సోవియట్ యూనియన్, చైనా, తదితర ప్రజాస్వామిక దేశాలతో సంఘీభావాన్ని ప్రకటించడం ఒక ప్రధానాంశంగా ఉంటూవచ్చింది. ఈనాడు ఈదేశాల ఊసే లేకపోవడం గమనించవలసిన విషయం. ఈదేశాలన్నీ సామ్రాజ్యవాద దేశాలయిపోయాయా ఏమిటి?

దీని రహస్యమేమిటి? నేను ప్రపంచ వ్యవహారాలను నడుపుతున్నది సామ్రాజ్యవాదులమధ్య పోటీయే అన్న సిద్ధాంతాన్ని చేపట్టడంవల్ల, ప్రపంచంలో ప్రజాస్వామిక శక్తులు ఉన్నవనే విషయాన్నే గుర్తించకుండా పోతున్నారు కాంగ్రెసు నాయకులు. ఈ శక్తుల బలం మునుపెన్నడూ కని విని ఎరుగనంతగా పెంపొందినదన్న సంగతి అటుంచండి.

చూడండి - యూరపులో ఎక్కడైనా వెనుకటి పరిపాలకులు అధికారంలో నిలవగలిగారా? నేడు కొత్తగా ఏర్పడిన ప్రభుత్వాలు పారిశ్రామిక, వ్యవసాయిక పునర్నిర్మాణ కార్యక్రమాలను ప్రజాస్వామిక సూత్రాలపై అమలు జరుపుతున్నాయి. కాంగ్రెసు కూడ ప్రజాస్వామిక సూత్రాలనుసరించి జాతీయ పునర్నిర్మాణ కార్యక్రమం తలపెట్టింది. పై ప్రభుత్వాలు అమలు జరుపుతూన్న కార్యక్రమాలు ఈకార్యక్రమం కన్నా ఇంకా ఎంతో అభివృద్ధికరంగా లేవా?

ఈ యుద్ధ జ్వాలల్లోంచి సోవియట్ యూనియన్ మునుపటికన్నా ఎంతో బలవత్తరమైన దేశంగా బయటపడలేదా? మునుపెన్నడూ లేనంత పలుకుబడి ఈనాడు దానికుందికదా? 1942 లో సోవియట్ యూనియన్ ప్రమాదకర పరిస్థితుల్లో ఉన్నప్పుడు దానిపట్ల కాంగ్రెసు వైఖరి ఏమిటి? సోవియట్ యూనియనుకు ప్రమాదం సంభవించడం మానవలోకానికే ఒక పెద్ద విపత్తు అని ఆగస్టు తీర్మానంలో కాంగ్రెసు పేర్కొంది. అలాంటిది ఈనాడు సోవియట్ బలం పెంపొందడం చతను, స్వాతంత్ర్యప్రియులయిన ఇతర ప్రజలకు బలంగా పరిగణించి ఉప్పొంగవద్దా?

ఈనాడు చైనా స్వాతంత్ర్యం సురక్షితం కాలేదా? అమెరికా సామ్రాజ్యవాదుంచేతిలో కీలుబొమ్మ అయే దుర్గతి నుంచి చైనాను సోవియటు - చైనా ఒడంబడిక కాపాడలేదా? దేశంలో జాతీయైక్యత, ప్రపంచంలో ప్రజాస్వామ్య స్థాపనము అనే వాటిని మూలసూత్రాలుగ తీసుకొని, కమ్యూనిస్టు - కొమింటాంగు తగాదాలను పరిష్కరించుకోడానికి కృషిచేయుట ద్వారా మహోజ్వల, ప్రజాస్వామిక భవిష్యత్తుకు చైనా పునాదులు వేసుకోవడం లేదా?

కాని వర్కింగుకమిటీ తీర్మానాలను బట్టి చూస్తే ప్రపంచం ఏమీ మారినట్టే కనబడదు. పై పెచ్చు మరింత చెడిపోయినట్టు తోస్తుంది:

ప్రపంచం ఎలాగుంచే ఉందని: అందులో మన మిత్రులెవరు, మన శత్రువులెవరయ్యా అని వెతకబోతే ఈ తీర్మానాలు నీకేమీ మార్గం చూపవు ప్రస్తుత ప్రపంచాన్ని గురించి ఈ తీర్మానాలు నీముందు చిత్రించే చిత్రమేమిటి? ఇతరదేశాల ప్రజలందరూ చచ్చుదద్దమ్మల్లాగా సామ్రాజ్యవాదుల చేతులలో కీలుబొమ్మలయిపోయారు: మనం మాత్రం ధైర్యసాహసాలతో ఎదుర్కొని పోరాడాం. ఆపోరాటంలో సానదేరి,సంఘటిత శక్తితో బయటపడ్డాం: ఇదీ ఆ చిత్రం.

ఈ చిత్రం నేడు దేశమంతటా అలముకొని ఉన్న నిస్పృహ భావానికి ప్రతిబింబం. "కాంగ్రెసువాదులు నిస్పృహాయస్థితిలో ఉన్నారు. మనోబలాన్ని కోల్పోతున్నారు వారిని ఉత్సాహ పరచవలసిన పని మాపైవుంది." అని కాంగ్రెసు నాయకులు లోపాయికారీ సంభాషణల్లో ఒప్పుకుంటున్నారు. అయితే తెలివిగల నాయకవర్గం చేయవలసినది రాజకీయ వాగాడంబరం ప్రదర్శించటంగాదు. ఆత్మవిమర్శనా దృష్టితో ఆయా సమస్యలను పరిశీలించాలి. తమ నాయకత్వం ఎందువల్ల దేశాన్ని ముందుకు నడపలేక పోయిందో తెలుసుకోవాలి. ప్రజలెందువల్ల మనోబలాన్ని కోల్పోతున్నారో గ్రహించాలి.

అంతర్జాతీయంగాచూస్తే, ఈచిత్రం విషయజ్ఞానశూన్యతకునిదర్శనం. అంతేకాదు. ఇతరదేశాల్లో ఉన్న మన మిత్రులనుండి మనల్ని దూరం చేస్తుంది. అప్రయత్నంగా మనశత్రువుల పన్నుగడలకు ఇదిబలంచేకూర్చుతుంది.

1942 లో అంతర్జాతీయ పరిస్థితులను గురించి కాంగ్రెసు నాయకులు వేసిన అంచనాలన్నీ తల్లక్రిందులైనాయి. ప్రపంచ ప్రజాస్వామ్యాన్ని గురించి, ప్రపంచశక్తులు రెండు పక్షాలుగ విడిపోవడం గురించి నెహ్రూ పలికే బూజుపట్టిన పదాలకు ఆ నాయకుల మొహం మొత్తింది. ఈనాడు ప్రపంచాన్ని నడుపుతూన్నశక్తి సామ్రాజ్యవాదులమధ్య పోటీయే అని ఈనాయకవర్గం అంటున్నారంటే, ఈ దృక్పథానికివెనుకనున్న మూలసూత్రమేమిటి? ఏ దేశంసంగతి ఆ దేశం చూసుకుంటూండి: నీకు బలముందా-నిలబడతావు. లేదా-కూలిపోతావు. కాబట్టి మనదేశం సంగతేదో మనం అలోచిద్దాం: ప్రపంచ ప్రజాస్వామికశక్తుల గొడవకు స్వస్తిచెబుదాం-అవి మనకోసం ఉన్నట్లు లేవ, ఇదీ మూలసూత్రం. ఈ ధోరణికి సర్దార్ పటేల్ దిల్లగుర్ది వాదిస్తూ ఉంటే, నెహ్రూ జవాబు చెప్పలేక పోవడం మనం ఊహించుకోగలం. ఎందువల్లః నెహ్రూయే ఈధోరణికి వచ్చాడు. అంతర్జాతీయ దృక్పథం ఒకచక్కని ఆదర్శమేకాని, ఆచరణకు జాతీయ దృక్పథమే కావాలి అని నెహ్రూయే ప్రచారం ప్రారంభించాడు ఇక ఈయన పటేలుకేమిచ్చ సమాధానంచెప్పగలడు?

ఒక దేశం మరో దేశంతో పోటీపడడంగానే ప్రస్తుత ప్రపంచ పరిస్థితులను అర్థం చేసికున్నట్లయితే నేను యూరపులో జరుగుతున్నది ఏమయినట్లు? సోవియట్ యూనియన్ బ్రిటన్ల మధ్య జరుగుతున్న పోటీ అన్నమాటేనా. అలాంటప్పుడు సోవియట్ యూనియన్ని పొగిడి బ్రిటిషవారికి నొప్పి కలిగించడం దేనికి రేపో మాపో వారితో ఒడంబడిక కుదుర్చుకోగల అవకాశాలను బిగొట్టు కోవమేకదా. యూరప్ పరిస్థితులపట్ల కాంగ్రెసు నాయకవర్గపు వైఖరి ఇదే అని చెప్పవలసి వస్తుంది. ఇక ఆసియా సంగతా అది- బ్రిటన్ అమెరికా తగాదాలకు రంగస్థలం కానుంది. అక్కడ అమెరికా వారిని కలతపెట్టే మాట ఒక్కటైనా అనకూడదు. రేపు బ్రిటిష్‌వారు మనమాట వినకపోతే, అమెరికావారి సాయం కావలసివస్తుందిగా: ఈ విధమైన ఆలోచనలు ఎక్కడికి దారితీస్తాయి? మన సంగతేదో మనం చూచుకుందాం: మన స్వాతంత్ర్యాన్నే మనంకోరుకుందాం-ఇతర ప్రపంచం సంగతి మన కక్కర్లేదు. అంతా ఆయోమయావస్థలో ఉన్న ఈ రోజుల్లో ఒకరిని మెచ్చుకొని మరొకరిని దూరం చేసికోవడం మంచిదికాదు - అనే ధోరణికి దారితీస్తుంది.

గతించిపోయిన జమీందారీ యుగంలో ఇలాంటి వైఖరి తెలివైన రాజకీయ తంత్రం అనిపించుకొనేది. ఆయా దేశాల్లో అధికారంలోకి వచ్చిన ధనికవర్గాలు, స్వార్థభావంతో ఈ దృక్పథమే సిసలయిన జాతీయవాదంగా ప్రచారం చేశారు. రెండు ప్రపంచ యుద్ధాల మధ్యకాలంలో ఈ ధనికవర్గాలు, 'అంతర్జాతీయ భద్రత' అంటూ మంత్రాలు వల్లించి, తమ సామ్రాజ్యాధికారాన్ని ఇంకా విస్తరించుకో జూచారు తీరా యుద్ధం విరుచుకుపడగానే, వీరు మంత్రం మార్చారు అంతర్జాతీయ రంగంలో తమకు పోటీగా నిలుచున్న వారిని హతమార్చటానికి 'జాతీయత' పేరు చెప్పి తమ ప్రజలను పురిగొల్పారు.

నేటి, నూతన ప్రపంచంలో రాజకీయానుభవం ప్రజాసామాన్యంలో నానాటికి ఎక్కువౌతూంది. ప్రజాసామాన్యం నానాటికి అగ్రస్థానం వహిస్తూంది. దీనితో నూతన దృక్పథాలు బలపడసాగాయి. పరస్పరం పోటీలతో పెనగులాడుతూన్న దేశాలుగా ప్రపంచాన్ని అర్థంచేసుకోవటమన్నా: దేశాలకు దేశాలనే శత్రు-మిత్రపక్షాలుగా విభజించడమన్నా, తమ దేశంలోని పాలక వర్గాలకి పక్కతాళం వెయడమే అవుతుందని ప్రజాసామాన్యం గుర్తించింది.

ప్రపంచం రెండు పక్షాలు

నిజానికిప్రపంచం, జాతీయంగాను, అంతర్జాతీయంగాను ప్రజాపక్షం-అభివృద్ధి నిరోధకపక్షం అనే రెండు పక్షాలుగ విడిపోయింది. ఒక దేశంలోని ప్రజాసామాన్యపు యోగక్షేమాలు మరోదేశపు ప్రజల యోగక్షేమాలకు విరుద్ధం కావు. ఆయా దేశాల ప్రజల్నిపీల్చుకుతినే వర్గాల విషయంలోనే ఈ పరస్పర వైరుధ్యం కనబడుతుంది. ప్రతి దేశానికీ స్వాతంత్ర్యం ఉన్నట్లయితే, తమ ఇష్టం వచ్చినట్లు జీవించగలస్వేచ్ఛ ఆయాదేశాల ప్రజలకు ఉన్నట్లయితే, శాంతి జీవనం కన్నా వారు కోరేది మరొక టుండదు. ఇరుగు పొరుగు అన్నదమ్ములవలె తప్ప మరో విధంగావారు జీవించరు. ఇందుకు ఏమాత్రం సందేహం లేదు. విశ్వమానవ స్వాతంత్ర్యము, ప్రపంచప్రజాస్వామ్యము అనే పునాదులమీద శాంతిసౌధాన్ని నిర్మించాలనే మహదాశయం పైన వివరించిన ప్రజా దృక్పథంలోనుంచే మొలకెత్తింది. స్వాతంత్ర్యా రాధకులయిన ప్రజలందరికు ఈనాడది పట్టుగొమ్మ. ఈ ఆశయంతో ప్రపంచ ప్రజాసామాన్యమంతా ఒక పక్షమయింది. అభివృద్ధి నిరోధక పాలక వర్గాలన్నీ ఒకటై, శత్రుపక్షంగా ఏర్పడ్డాయి. ఈ దృక్పథం, సుస్పష్టంగానో, గర్భితంగానో కాంగ్రెసు తీర్మానాల్లో ఇంతవరకు ఉంటూ వచ్చింది.

కాని, ఈనాటి కాంగ్రెసు తీర్మానాంధోరణి అదికాదు. ఉన్నదున్నట్టు చెప్పాలంటే, నేటి తీర్మానంలోని భావంఇది: ఈనాడుప్రపంచంలో సామ్రాజ్యవాదులదే పైచేయి - సామ్రాజ్యవాదపాలకులను మేం కూలదోస్తాము-మాపై విశ్వాసముంచండి - మమ్మల్ని చిక్కుపెట్టే ప్రశ్నలేమీ వెయ్యవద్దు. స్వాతంత్ర్యము, ప్రజా స్వామ్యాలకోసం పోరాటమే జీవితాశయంగా పెట్టుకున్నవి కాంగ్రెసువాది ఈధోరణి సహించగలడు?

ఇతర దేశాల్లోని ప్రజాశక్తులను గుర్తించడమే లేనప్పుడు, ఇక వారితో సంఘీభావం కోసం విజ్ఞప్తి ఎక్కడుంటుంది? పైగా - ఇప్పుడున్న ఇండియాప్రభుత్వంతో ఏలాంటి ఒడంబడికలు చేసుకున్నా, రాబోయే ప్రభుత్వానికవి వర్తించవుసుమా! అని అన్ని ప్రభుత్వాలకు ఒక హెచ్చరిక ఉంది.

రాజకీయ సౌష్టవం శూన్యం

మూడు సంవత్సరాల విషేదంలోంచి కాంగ్రెసు బయటపడింది. ఈ మూడు సంవత్సరాల్లోను బ్రిటిషు ప్రభుత్వంయొక్క దారుణ నిర్బంధ విధానాన్ని ధైర్య, స్థైర్యాలతో ఎదుర్కొని నిలిచినందుకు భారత జాతిని అభినందించాలని వర్కింగుకమిటీ తీర్మానించింది. అక్కడక్కడ ప్రజలు కాంగ్రెసు (మిగతా 11 వ పేజీ)

శాసనసభల ఎన్నికలు : రైతుసంఘాలు

"ఎవరో ఒక నాయకుడువచ్చి తీర్మానాన్ని ప్రవేశ పెట్టడం; ఇతరులందరూ దాన్ని ఆమోదించడం జరిగేది అనిఇదివరలో అనుకునే వాడిని. కాని, ఈ సమావేశంలో జరిగిన చర్చలవల్ల ఆ అభిప్రాయం తప్పు అని తేలింది. ఇంతమంది సభ్యులు ఇంతదీర్ఘంగా, ఇంత తీవ్రంగా, ఇంత ఉన్నత స్థాయిలో, ప్రధానమైన సమస్యలపై కూడా, చర్చిస్తారని అనుకోలేదు. నిజమైన ప్రజాస్వామిక పద్ధతులపై అన్ని రాజకీయ పార్టీలవారూ కలిసి పనిచేయుట కవకాశంగల సంస్థగా నడుపబడుతున్నట్లు గుర్తించాను." అన్నారు. తూ. గో. జిల్లా రైతుసంఘ ఉపాధ్యక్షులు, సెంట్రల్ డెల్టాలోప్రముఖ రైతూ ఐన విస్సకాయల బావన్నానాయుడుగారు, ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘ జనరల్‌బాడీ మీటింగును గూర్చి.

హాజరైనవారు

మొన్న సెప్టెంబరు 18, 19 తేదీలలో బెజవాడలో ఈ మీటింగు జరిగింది. అన్ని జిల్లాలనుంచి 112 గురు సభ్యులూ, 29 మంది ప్రత్యేకాహ్వానంపై సౌహార్ద్ర ప్రతినిధులూ హాజరైనారు. రాష్ట్ర రైతుసంఘ చరిత్రలో ఇంతమంది సభ్యులు ఎన్నడూ ఏజనరల్‌బాడీ మీటింగుకూ హాజరు కాలేదంటే ఈ సమావేశ ప్రాముఖ్యతను గుర్తింపవచ్చు. నిజాం రాష్ట్రాంధ్ర మహాసభాధ్యక్షులు రావి నారాయణరెడ్డిగారు, ప్రధాన కార్యదర్శి బద్దం ఎల్లారెడ్డిగారు, విఖ్యాత ఉర్దూ కవిపుంగవులూ, నైజాం స్టేటు రైల్వే కార్మికసంఘ ఉపాధ్యక్షులూ అగు జనాబ్ మగ్దూం, మహారాష్ట్ర పరిషత్తులో ఒక ప్రధాన నాయకుడైన శ్రీ దేశపాండే, విప్లవ వీరుడు అల్లూరి సత్యనారాయణగారు, తూ. గో. కృష్ణాజిల్లాల వ్యవసాయకూలీ సంఘాధ్యక్షులు కె నాగభూషణం, గుంటూరు బావనయ్యగార్లు ఈసౌహార్ద్ర ప్రతినిధులలో వున్నారు.

రైతుజీవితంలో మార్పులు

ప్రధానకార్యదర్శి నండూరి ప్రసాదరావు గారు అందజేసిన తన అర్ధసంవత్సర నివేదికను వింటూంటే, ఆంధ్రలో రైతుఉద్యమం ఏ విధంగా ఉరకలు వేసుకుంటూ ముందుకు పోతూఉందో గుర్తించ గల్గారు సభ్యులు. మొత్తం ఉద్యమాన్నిసమీక్షచేస్తూ కార్యదర్శి నేటి ఉద్యమ స్థాయిని గూర్చి ఈ విధంగా తెలియజేశారు: "రైతు సంఘాల కృషి ఫలితంగా రైతు జీవితంలో, గ్రామ జీవితంలో బ్రహ్మాండమగు మార్పు కల్గుతోంది. తాము రైతులమనీ, తమ సమస్యలన్నిటినీ సంఘశక్తి ద్వారా పరిష్కరించుకోవాలనీ చైతన్యం వృద్ధియౌతోంది. సాంఘిక దురాచారాలు రూపుమాస బడుతున్నాయి. వ్యవసాయాభివృద్ధికీ, గ్రామాభివృద్ధికీ అవుసరమగు సమిష్టి కార్యాలు సాగింపబడుతూ ఉన్నాయి. ....దేశం అతివిషమపరిస్థితులలో మునిగివున్నప్పుడు మన సంఘం ప్రతి సమస్య మీదనూ ఆచరణ యోగ్యమూ, దేశభక్తి పూరితమూ అగు కార్యక్రమముతో ప్రజల మధ్య పనిచేసింది. ఇందువల్ల ఉద్యమం అనేక ప్రాంతాలకు విస్తరిల్లింది. ఎంతో వెనుకబడ్డ ప్రజాసామాన్యం కూడా చైతన్యంతో వుద్యమంలోకి వస్తున్నారు. వందలకొలది రైతుసంఘ వర్కర్లు తర్ఫీదు అవుకున్నారు. తమ ప్రాంతంలో వచ్చినఎట్టిగడ్డు సమస్యనైనా ధైర్యంతోఎదుర్కొని పరిష్కారం చేస్తున్నారు. ప్రజాద్రోహులూ, తిండిదొంగలూ, బట్టలదొంగలూ, లంచగొండులూ దొంగవ్యాపారులూ అయిన వారితో నిరంతరం పోరాడుతూ ఉన్నారు........ఈ విధంగా రైతుఉద్యమం ఒక మహోద్యమంగా అభివృద్ధియౌతూ, గ్రామ జీవితాన్ని ఉన్నతపథానికి తీసుకుపోతూ ఉంది."

రాష్ట్రరైతుసంఘ తీర్మానాలు

సమావేశ ప్రాధాన్యత

ఈ రాష్ట్ర సంఘ సమావేశం ఎన్నో విధాల ప్రధానమైనది. దేశభక్తులలో విభేదాలు హెచ్చుతున్నాయి. రైతు ఉద్యమ విచ్ఛిన్నకారులకు కాంగ్రెసు నాయకులలో చాలామంది పూర్తి ప్రోత్సాహం ఇస్తున్నారు. ఇటువంటి ప్రజాద్రోహులూ, జమీందార్లూ అందరూ దేశభక్తులవలె ముసుగువేసుకొని బయలుదేరుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో శాసన సభలకు ఎన్నికలు జరుగబోతున్నాయి. ఈ ఎన్నికల ఫలితాలు భారతదేశ భవిష్యత్తును నిర్ణయించేవి. అందుచే రైతాంగమునకు ఎంతో ముఖ్యమైనవి. ఇట్టి ఎన్నికలలో రైతాంగం యొక్క పాత్ర, వైఖరి ఏమిటి? ఐక్య రైతుఉద్యమమును నిర్మించి దేశాన్ని స్వాతంత్ర్యం వైపూ, యుద్ధానంతర సమస్యల పరిష్కారం వైపూ ఎట్లు తీసుకుపోవాలి? అనే ప్రధానసమస్యలు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘాన్ని ఎదుర్కొన్నాయి. కాబట్టి వీటిని దీర్ఘంగా చర్చించి ఆంధ్ర రైతాంగానికీ, వ్యవసాయకూలీలకు సరియగు మార్గమును చూపించుట ఈసమావేశ ప్రధాన లక్ష్యం. ఎన్నో చర్చలు జరిగిన పిమ్మట చాలాతీర్మానాలు అంగీకరింపబడినవి. వాటిలో ప్రధానమైనవి ఈ క్రింద యివ్వబడుతున్నాయి.

రాజకీయ తీర్మానం

తాత్కాలిక పరిష్కారమునకు వేవెలు సూచనల ప్రాతిపదికపై సిమ్లా సమావేశం జరిగినప్పుడు, ప్రధాన రాజకీయపార్టీలైన కాంగ్రెసు, ముస్లింలీగు ఒక ఒడంబడికకు రాలేకపోవటంవల్ల బ్రిటిషు అభివృద్ధి నిరోధకుల రాజకీయ ప్రతిష్టంభన నింకా కొనసాగించుటకు, లేదా తాత్కాలికమైనట్టిగాని, శాశ్వతమైనట్టిగాని పరిష్కారం విషయంలో సాచివేత చేయుటకు అవకాశం దొరికింది. ఇప్పుడు యుద్ధంఅంతమగుటవల్లా, బ్రిటనులో లేబరుపార్టీ అధికారంలోకి రావటంవల్లా భారతదేశ సమస్యను పరిష్కరించుటకు చక్కటి అవకాశ మేర్పడింది. భారతదేశ స్వాతంత్ర్యంవిషయంలో తమ [illegible]ప్రాయమేమిటో తెలియజేయకుండానే, పాత రాజ్యాంగ చట్టముల ప్రకారం కేంద్ర, రాష్ట్ర సభలకు ఎన్నికలు జరుపుటకు ప్రభుత్వం నిశ్చయించింది. పైగా, ఈ ఎన్నికలఫలితాల నాధారం చేసుకొని భావిభారత రాజ్యాంగ విధానాన్ని నిర్ణయించే ప్రజాప్రతినిధి పరిషత్తును ఏర్పాటు జేయవలెననికూడా ప్రభుత్వం నిశ్చయించింది. ఇటువంటి ప్రజా ప్రతినిధిపరిషత్తు గనుక యేర్పడితే, అది నామమాత్రమైన పరిషత్తు మాత్రమేకాగలదు. కారణం, వయోజన వోటింగుహక్కుపై ఈ పరిషత్తు ఏర్పడనంతకాలం, ఇది నిసలైన ప్రజాభిప్రాయమును వ్యక్తీకరించజాలదు. అందుచే బ్రిటిషు ప్రభుత్వం వెంటనే భారతదేశ స్వాతంత్ర్యమును గుర్తించి, ఒకటిగాని, అంతకు ఎక్కువగాని ప్రజాప్రతినిధి పరిషత్తులద్వారా ప్రజలు తమరాజ్యాంగ విధానమునునిర్ణయించుకొనే అవకాశమును కలుగ జేయవలసినదిగా ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము కోరుచున్నది.

మన దేశంలో ప్రధానరాజకీయ పార్టీలైన కాంగ్రెసు-ముస్లింలీగు స్వతంత్ర భారతదేశం యొక్క రాజ్యాంగవిధానం ఎట్లా వుండాలి? అనే ప్రధాన సమస్యపై - అనగా ముస్లిములు అధికసంఖ్యాకులుగావున్న ప్రాంతాల స్వయం నిర్ణయాధికారాన్ని గూర్చిన సమస్యపై (పాకిస్థాను సమస్యపై) పరస్పరాంగీకారానికి రాకుండా ఎన్నికలలో ప్రవేశించుతూన్నందుకు ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము విచారించుచున్నది.

రాబోవు ఎన్నికలలోనూ, అటు పిమ్మట భావి భారత రాజ్యాంగ విధానమును నిర్ణయించే సమయంలోనూ కూడా, ఈపాకిస్తాను సమస్యయే అత్యంత ప్రాముఖ్యము వహించుచున్నది. ఈ సమస్యపై కాంగ్రెసు దృక్పథమేమిటో పూనా కాంగ్రెసు వర్కింగ్‌కమిటీ తీర్మానం తెలియజేయుచున్నది. భారతదేశ రాజ్యాంగ విధానమును ప్రజా ప్రతినిధి పరిషత్తు నిర్ణయించగలదని ఈతీర్మానం తెలియజేయుచున్నది. ఆవిధానం ఫెడరల్‌రాజ్యాంగ విధానంగా వుండగలదనీ, రాష్ట్రాలకు రెసిడ్యుయరీ అధికారాలు వుంటాయనీ, బలీయమైన జాతీయ ప్రభుత్వంక్రిందనే రాష్ట్రాలుపూర్తియైన స్వయం పరిపాలక రాష్ట్రాలుగా వుంటాయనీ, ఇట్టి ఫెడరేషనునుండి ఏభాగమైనా, లేక సంస్థానమైనా విడిపోయే పద్ధతికి కాంగ్రెసు అంగీకరించదనీ, 1942 మే నెలలో అలహాబాదు తీర్మానం స్పష్టం జేసింది. కాని ఏ ప్రదేశంలోనైనా, అక్కడి ప్రజలలో అధిక సంఖ్యాకుల ఇష్టమునకువ్యతిరేకంగా ఈ ఫెడరేషనులో చేరమని కాంగ్రెసు నిర్బంధించదని తెలిసింది.

ముస్లింలీగు ఈదృక్పథంతో ఏకీభవించుటలేదు. ముస్లిములు నివసించే ప్రాంతాలు విడిపోయే హక్కుకు ఎట్టి షరతులూ, మినహాయింపూ లేకుండా గుర్తించవలెననియూ, ప్రాదేశిక ఖండములు నిర్ణయములుగాక, జాతి నిర్ణయములను గుర్తించవలెననియూ కోరుచున్నది. రాబోవుఎన్నికలలో ముస్లింలు ముస్లిం స్థానాలలో అత్యధిక సంఖ్యతోగెల్చి, ఆబలంపై తాము అధిక సంఖ్యాకులుగా వున్న రాష్ట్రాలను పాకిస్తానుగా ఏర్పర్చి, అచ్చట ప్రజా ప్రతినిధి పరిషత్తును ఏర్పర్చవలెనని కోరుటకు లీగ్ ఆలోచించుచున్నది.

ఈ విధంగా దేశంలోని ప్రధాన రాజకీయ పార్టీలమధ్య అత్యంతప్రధానమైన రాజ్యాంగ సమస్యపై భిన్నదృక్పథాలుండుటచే, ఎన్నికల అనంతరం కూడా ఈ సమస్య పరిష్కారం కాక, ప్రతిష్టంభన యథాతథంగానేవుండిపోతుంది. ఈ అవకాశాన్ని తీసుకొని లేబరు ప్రభుత్వం రాజ్యాంగ పరిష్కారమునే సాకుతో బ్రిటిషు పెత్తనం క్రింద వుండే బ్రిటిషు హిందూస్థాను, బ్రిటిషు పాకిస్థాను, నిరంకుశ పరిపాలనకు నిలయమయ్యే ప్రిన్సిస్తాను (సంస్థానాలకూటమి)ల నేర్పరచుటకు కూప్‌లాండు ప్లానును మనదేశంపై రుద్దుటకు బ్రిటిషు అభివృద్ధి నిరోధకులు ప్రయత్నించగలరు. ఇందువల్ల స్వతంత్ర భారతదేశము ఏర్పడదు. స్వతంత్ర పాకిస్థానూ లభించదు.

వయోజన వోటింగు హక్కుపై ప్రజా ప్రతినిధి పరిషత్తును, సంస్థానాలతో కూడా కలిపి భారతదేశము అంతటికీ ఒకేదాని నేర్పరచి, రాజ్యాంగవిధానముతయారుచేయాలా? లేక, పరస్పరం ఏర్పాటుచేసుకొన్న పద్ధతిపై ప్రత్యేక ఖండాలకూ, సంస్థానాలకూ ప్రత్యేక ప్రజా ప్రతినిధి పరిషత్తులు ఏర్పడి రాజ్యాంగ విధానాలను ఏర్పర్చాలా? అన్న ప్రధాన సమస్యపై మన ప్రధాన రాజకీయపార్టీలు తమలో తాము ఒడంబడికకువచ్చి, బ్రిటిషు ప్రభుత్వమును ఎదుర్కొనకపోతే, ప్రస్తుతం ఏర్పడ్డ నూతన అంతర్జాతీయ పరిస్థితులవల్ల మనం స్వాతంత్ర్యము సంపాదించుకోటానికి లభించే చక్కటి అవకాశమును చేతులార జారవిడవటమౌతుందని ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము తెలియజేయుచున్నది. మన ప్రధాన రాజకీయ పార్టీలలో ఇటువంటి ఒడంబడికయే గనుక కుదిరితే, భారతదేశ ప్రజ-పీక మంతయూ ఆకోర్కె వెనుకనిలబడగలదనియూ, అట్టి కోర్కె అప్రతిహతమైనదగునవియూ, ఈసంఘము వెల్లడించుచున్నది.

ఇందుచే ఒకరి దృక్పథమును మరొకరు అర్థం చేసుకోవాలనియూ, సామ్రాజ్యవాద సంకెళ్ళనుండి భారతదేశమంతటికి విముక్తిని సంపాదించే రీతిగా రాజ్యాంగ సమస్య విషయంలో అంగీకారానికి రావలెననియూ, ముస్లింల స్వయంనిర్ణయాధికారం విషయంలో పరిష్కారమునకు రావలెననియూ, ప్రజాతంత్రమూ, ప్రజాభీష్టదాయకమూ అగు పరిష్కారమునకు రావలెననియూ ఆంధ్ర రాష్ట్ర రైతుసంఘము కాంగ్రెసుకూ, ముస్లింలీగుకూ, హిందువులకూ-ముస్లింలకూ విజ్ఞప్తి చేయుచున్నది.

మన ఆంధ్రరాష్ట్రంలో ప్రధమ రాజకీయ పార్టీలైన కాంగ్రెసు - కమ్యూనిస్టుల మధ్య సంబంధములు నానాటికి విషమిస్తున్నవి. ఈ విభేదాలే రైతుఉద్యమంలోకికూడా ప్రవేశించి, రైతువుద్యమ విచ్ఛిన్నకారులకు ప్రోత్సాహ మివ్వడంగా పరిణమిస్తున్నాయి. ఈరెండుపార్టీలమధ్య ఐక్యతను సాధించుటే ఆంధ్రరాష్ట్రంలో నేటి ప్రధాన సమస్య. ఆంధ్ర కాంగ్రెసు నాయకులగు శ్రీ ప్రకాశం పట్టాభి మున్నగువారు విడుదలయితే ఈ విభేదాలు తగ్గి రైతువుద్యమ ఐక్యతను సాధించగలమని (మిగతా 4 వ పేజీలో)

కాంగ్రెసు - కమ్యూనిస్టు విభేదాలు జాతీయోద్యమానికి నష్టం

(8వ పేజీ తరువాయి) ఆశించాము. కాని ఈ నాయకుల కాంగ్రెసు-కమ్యూనిస్టులమధ్య విభేదాలను హెచ్చుచేయడం, రైతువుద్యమ వ్యతిరేక శక్తులకు ప్రోత్సాహమివ్వడం, కొందరు పోటీ సంఘాలను స్థాపించడం, శోచనీయం. ఇలా ఉభయ దేశభక్తులమధ్య ఏర్పడిన అఘాతమునుజూచి, ఆంధ్ర రైతాంగం ఆందోళన పడుచున్నది. ఈ రెండు రాజకీయపార్టీలమధ్య విభేదాలవల్ల రైతాంగమును ప్రజావ్యతిరేకులు, ముఖ్యంగా జమీందార్లు, చెల్చకొట్టడానికి అవకాశము కలుగుతోంది. పిఠాపురం యువరాజా, చల్లపల్లి జమీందారు మున్నగువారు కాంగ్రెసు బురఖాతో రైతాంగాన్ని అణచాలని చూస్తున్నారు. ఆదర్శ రైతుసేవకులను కాంగ్రెసునుండి తొలగిస్తూ, జమీందారులకు కాంగ్రెసులో స్థానమివ్వడం కాంగ్రెసు నియమించిన ప్రజాస్వామ్యసాంప్రదాయాలకే వ్యతిరేకం అవుతుంది. కాంగ్రెసు-కమ్యూనిస్టులమధ్య విభేదాలవల్ల జాతీయోద్యమం ముక్కచెక్కలవుతుంది. పవగ్రామసీమలు అంతఃకలహముల కాలవాలమై,దుర్భరపరిస్థితులకు లోనౌతాయి. ఆంధ్రరైతాంగాన్ని, మొత్తం ప్రజాసామాన్యాన్ని ఎదుర్కొనే యుద్ధానంతర భీషణ సమస్యలు పరిష్కరింపబడజాలవు: విశాలాంధ్ర నిర్మాణానికి అవకాశం లేకుండా పోతుంది.

అందుచేత కాంగ్రెసు-కమ్యూనిస్టు ఐక్యత వాంఛనీయమని ఉద్ఘాటిస్తూ, నేడు కాంగ్రెసు నాయకత్వం తీసుకొన్న ప్రజాస్వామిక వ్యతిరేక ధోరణిని మాని, రైతు వుద్యమాన్ని బలహీనపర్చే పోటీ సంఘాలను నిర్మించుట వదలుకొని, కాంగ్రెసు - కమ్యూనిస్టు ఐక్యత ద్వారా భారతస్వాతంత్ర్యమునకూ, విశాలాంధ్ర నిర్మాణమునకూ కృషిచేయమని ఆంధ్రరాష్ట్ర రైతు సంఘము కోరుచున్నది.

ఈనాటి సమస్యలను పరిష్కరించు కోడానికీ, కాంగ్రెసు నాయకుల ధోరణి ఫలితంగా తలయెత్తే ప్రజా వ్యతిరేకుల దాడినుండి రైతాంగాన్ని రక్షించడానికి బలీయమగు ఐక్య రైతు వుద్యమం ఎంతేని అవసరం. అందుచే ఈ ప్రధాన బాధ్యతను గుర్తించి ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం వెనుక ఐక్యం కావలసినదిగా రైతాంగమును ఈ సమావేశం హెచ్చరించుచున్నది.

ఎన్నికలు - ఆంధ్రరాష్ట్ర రైతు సంఘము

త్వరలో, కేంద్ర రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలు జరుగబోతున్నాయి. ఈ ఎన్నికలు భారతీయులందరికీ, ముఖ్యంగా రైతులకూ వ్యవసాయ కూలీలకూ, అత్యంత ముఖ్యం. ఈ ఎన్నికల ఫలితంగా ఏర్పడబోయే మంత్రివర్గాలు యుద్ధానంతర పునర్నిర్మాణ సమస్యలను పరిష్కరించడమేగాక, భవిష్యద్భారత రాజ్యాంగ విధానమును తయారు చేయుటకు తగిన ఏర్పాట్లు కూడా గావించగలవు.

కాబట్టి ఎన్నికల ఫలితాలు రైతాంగమునకు అత్యంత ముఖ్యమైనవి. ఈ ఎన్నికలలో ప్రజల హక్కులకై పోరాడు ఉత్తమ ప్రజా ప్రతినిధులెన్నుకొన బడు నట్లుగా రైతాంగము వాంఛించుచున్నది. ఇందులకై ఆంధ్రరాష్ట్ర రైతుసంఘము తన సర్వశక్తులను కేంద్రీకరించి పనిచేయగలదు.

రైతుసంఘం ఒక రాజకీయపార్టీకాదు. వివిధ రాజకీయ పార్టీలకు చెందిన రైతాంగముతో గూడిన విశాలమగు ప్రజా సంస్థ. కాంగ్రెసు,ముస్లింలీగు,కమ్యూనిస్టుపార్టీ మొదలగు దేశభక్త రాజకీయపార్టీల ప్రతినిధులందరూ రైతాంగ కోర్కెల ప్రణాళికను ఆమోదించి, వాటికై పోరాడగోరుతుంది. అందుచే ఆంధ్రరాష్ట్రరైతుసంఘం తన తరఫున ప్రత్యేకంగా ఎన్నికలలో అభ్యర్థులను నిలబెట్టదు. రైతాంగ ఎన్నికల ప్రణాళికను ఆమోదించి, ఆకోర్కెలకై పాటుబడటానికి అభ్యర్థుల సహాయమును సంపాదించుటకు ప్రయత్నిస్తూ ఏ అభ్యర్థినైనా బలపర్చుటకు ప్రతి రైతుసంఘ సభ్యునికి హక్కున్నది.

ఈహక్కును గుర్తిస్తూ,సరియగురైతాంగ శ్రేయోభిలాషులగు అభ్యర్థులనే బలపర్చునట్లుగానూ, అవిధంగా రైతుసంఘ పాలసీని, రైతాంగ కోర్కెల ప్రణాళికనూ బలపర్చే విధంగానూ-రైతాంగము తమ ఓట్లనిచ్చునట్లు చూడవలసియున్నది. ఇందుంకై రాష్ట్రి,జిల్లా ప్రాథమిక రైతుసంఘములు ఎన్నికలలో ఎవరికి ఓట్లనివ్వాలో రైతాంగమునకు మార్గమును చూపవలసినదిగా ఆంధ్రరాష్ట్రి రైతు సంఘము కోరుచున్నది.

రైతాంగ కోర్కెల ప్రణాళిక

6 సంవత్సరములు ప్రపంచమునంతనూ క్షోభపెట్టిన యుద్ధం అంతమయింది. కాని భారత ప్రజానీకం మరొక సంక్షోభమును - యుద్ధ పరిస్థితులనుండి శాంతి పరిస్థితులకు మారడాన్ని-ఎదుర్కోవలసియున్నది. ప్రభుత్వం యుద్ధానంతర పునర్నిర్మాణమునకవి అనేక ప్లానులు వేస్తోంది. కాని ఇవేవీ జయప్రదం కాజాలవు. కారణం, మన జీవితాన్ని క్రుంగదీసే పాత ఆర్థిక విధానంపైననే ఈ స్కీములన్నీ ఆధారపడుతున్నాయి. కాబట్టి మన ప్రజలకు తిండి, బట్ట, గృహము, విద్య,ఆరోగ్యమూ మొదలైన సౌకర్యాలకై స్కీములు వేయాలంటే మన ఆర్థికవిధానం యొక్క మూలమునే మార్చాలవియుంటుంది. జమీందారీ విధానాన్ని పూర్తిగా రూపుమాపాలి. పెట్టుబడి విధానానికి పరిమితులేర్పర్చాలి. ప్రజలలో పరస్పర సహకార భావాన్ని పెంపొందించాలి. ఇవన్నీ మన వ్యవసాయిక, పారిశ్రామిక ఆర్థికజీవనంలో పెద్దమార్పులు చేస్తేనే సార్థకమౌతాయి.

కాబట్టి, యుద్ధానంతర సంక్షోభమును పరిష్కరించుటకూ, వ్యవసాయమును వెంటనే పునర్నిర్మించుటకూ ఈ క్రింది చర్య లవసరమని ప్రభుత్వమునకూ, ప్రజలకూ ఆంధ్రరాష్ట్ర రైతుసంఘం తెలియజేయుచున్నది. ఈ కోర్కెలను తమ ఎన్నికల ప్రణాళికలలో పొందుపర్చి, వాటికై పోరాడవలసినదిగా కాంగ్రెసు - ముస్లింలీగు, కమ్యూనిస్టుపార్టీ మొదలైన దేశభక్త పార్టీలకు విజ్ఞప్తి చేస్తున్నది.

1. జమీందారీ, ఈనాందారీ, ముఠాదారీ మొదలైన పద్ధతులన్నియు రద్దు కావాలి. రైతీ భూములలో సేద్యపు భుక్తదార్లకు - పట్టాదార్లు కాకపోయినా - జమీందారీ స్వంత శేరీ భూములలో వుండే భుక్తదార్లకూ పట్టా లివ్వాలి. ఎవరి ఆక్రమణ క్రిందనూ లేని బంజరు భూములనూ, స్వంత శేరీలను వ్యవసాయ కూలీలకూ, పేదరైతులకూ, ప్రతి ఒక్కనికి సౌఖ్యప్రదమైన జీవితంగడుపుటకు చాలినంత ఆదాయాన్ని ఇచ్చేటంత భూమిని పంచాలి.

2. ఎంత భూమిని కౌలుకివ్వటంగాని, కూలీలచే సాగుచేయించటం గాని భూస్వాములు చేయవచ్చునో పరిమితిని నిర్ణయించాలి.

3. కౌలు దార్లకు కౌలు భూమిపై వుండే హక్కులు, వారు చెల్లించవలసిన శిస్తుమొత్తమునూ శాసనరూపకంగా నిర్ణయిస్తూ వారికి రక్షణలు కలుగజేయాలి.

4. నేడున్న భూమి శిస్తు విధానమును రద్దుచేయాలి. దానిస్థానే సౌఖ్యప్రదమైన జీవితమును గడుపుటకు చాలినంత ఆదాయాన్ని మినహాయించి, ఆపైనిర్ణ వ్యవసాయాదాయాలపైగాని, లేక అంతకుమించి ఆదాయం వచ్చే భూములపైనగాని వృద్ధిక్రమానుసారంగా పన్నును వేయాలి.

5. సౌఖ్యప్రదమైన జీవితాన్ని గడుపుటకు చాలని ఆదాయంగల పేదరైతుల రుణాలను తగ్గించాలి. 3%కు మించని వడ్డీరేటుపై రైతులకు దీర్ఘ కాల వాయిదాలపై ఋణాలు దొరుకునట్లుగా పరపతి సౌకర్యాలు కల్గించాలి.

6. రైతు తన పంట నమ్ముకున్నప్పుడే అతనికి సరసమగుధర గిట్టుబాటు అగునట్లుగా ప్రభుత్వం ధరలను శాసన రూపకంగా నిర్ణయించాలి.

7. వ్యవసాయ కూలీలకు కనీసవేతనాలను శాసన పూర్వకంగా నిర్ణయించాలి. గ్రామీణ కూలీలకు పని గ్యారంటీ వుండునట్లూ, నిరుద్యోగ భృతి యివ్వబడునట్లూ ఏర్పాట్లు గావించాలి.

8. వెట్టచాకిరిని, అక్రమ వసూళ్ళను శాసన రూపకంగా నిషేధించి వాటిని శిక్షార్హం చేయాలి.

9. ప్రతి తాలూకాలోనూ కో-ఆపరేటివు, లేక, స్టేటుమార్కెటింగు సంస్థలను స్థాపించాలి. మార్కెటు యార్డులలో తప్ప ఇతర చోట్ల అమ్మకము జరుగకుండా నిషేధించాలి. సరుకు హామీపై ఈ సంస్థలు అప్పులిచ్చునట్లు వీలు కలుగజేయాలి. తరుగులు మొదలైన వాటిని తీసుకొనుట శిక్షార్హం చేయాలి.

10. వెనువెంటనేపటివవరకు అభివృద్ధికై ఈక్రింది పనులను గావించాలి.

(అ) గండికోట, దిగువ - ఎగువపెన్న, సంగమేశ్వరం, వంశధార, పాడిగాం, బుడమేరు, తమ్మిలేరు, అనుములంక, సబరి, పోలవరం, బటవల్లి మొదలైన ప్రాజెక్టులను నిర్మించాలి.

(ఆ) ఎస్టేట్లలోని జలాధారము లన్నిటినీ ప్రభుత్వమే వశపర్చుకొని, జమీందార్లకు నోటీసుతో నిమిత్తం లేకుండా, వాటిని మరమ్మతులు గావించి, అభివృద్ధిచేసి ఖర్చులను జమీందార్లనుండి రాబట్టు కోవాలి.

(ఇ) రైతాంగంచే ఎన్నుకోబడిన ఇరిగేషన్ బోర్డుల నేర్పర్చి జలాధారముల సంరక్షణ వాటి పరంచేయాలి. "జలాశయ సంరక్షణ నిధి" నేర్పర్చి ఆ సొమ్మును ఈబోర్డుకియాలి.

(ఈ) మచ్చుకుండ, ఎత్తిపోతల, మొదలైన జలపాతాలవద్ద హైడ్రో ఎలక్ట్రిక్ పవర్‌స్టేషనులను నిర్మించాలి. పెద్ద ఇరిగేషన్ ప్రాజెక్టులను హైడ్రో ఎలక్ట్రిక్ పవర్‌స్టేషన్లతో జతపర్చి, నిర్మించాలి. ప్రతి గ్రామమునకూ, వ్యవసాయ క్షేత్రమునకూ, ఫ్యాక్టరీకి చవుకగా ఎలక్ట్రిసిటీనసప్లయిచేయాలి.

(ఉ) నదులకు, వాగులకు పెద్ద వరద కట్టలు పోయించాలి. అన్నినదులనూ, పెద్ద వాగులనూ పడవల రహదారికి అనుకూలమగునట్లు చేయాలి.

11. అడవులను అభివృద్ధిచేయాలి. రిజర్వులైను సాగు భూములకు దూరంగా వుండాలి. కూపులను సాగు భూములకు 2 మైళ్ళ దూరంలో వుంచాలి. ప్రతిగ్రామమునకూ పంచాయితీ అడవులను పెంచాలి. కంచెపుల్లరిని బలాత్కారంగా వసూలుచేయాలి. అడవిలో దొరకు దినుసులను సుంకములేకుండా తీసి అమ్ముకొను హక్కులు కొండ జాతులవారికి కల్గించాలి. అడవుల పక్కనున్న గ్రామాలలో ఆయుధ శాసనాన్ని వర్తింపజేయరాదు.

12. రోడ్లను, కాల్వల రహదారీ సౌకర్యాలను పెంపొందించాలి.

13. 0-0-3 కార్డులను ప్రవేశపెట్టాలి.

14. లంచగొండితనాన్ని అరికట్టుటకు తీవ్ర చర్యలను తీసికోవాలి. లంచగొండులని దాగా ప్రతీతివున్న వుద్యోగులను శిక్షించాలి.

15. ప్రతిగ్రామమునకూ మంచినీటి వసతులను కల్పించాలి. పదివేల జనాభాకు ఒక హాస్పటలునూ, ఒక మిడ్వైఫు (మంత్రసాని) సెంటరునూ ఏర్పాటు చేయాలి.

16. ప్రతి ఫిర్కాకు కనీసం ఒక పశువైద్యశాలను నిర్మించాలి. ఉత్తమజాతి పశువులనూ, కోళ్ళనూ, గొర్రెలనూ పెంచుటకు అవకాశములు కల్పించాలి. ప్రతి తాలూకాకు ఒక వ్యవసాయ పరిశోధనా కేంద్రమును పెట్టాలి.

17. 8వ తరగతివరకూ, అనగా బాలబాలికలకు 12 సంవత్సరముల వయస్సు వచ్చువరకూ, ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టాలి. టెక్నికల్ విద్యావిధానమునకు ఎక్కువ వసతులను కల్గించాలి. ఎలెక్ట్రికల్,మెకానికల్ఇంజనీరింగు; వైద్యం, మైనింగు, మెటలర్జీ; ఇండస్ట్రియల్ కెమిస్ట్రీ మిలిటరీ ట్రైనింగు కాలేజీలనూ, నర్సింగు మిడ్వైఫరీ కోర్సులనూ, నావికా, వైమానిక విద్యలను నేర్పు కళాశాలలను స్థాపించాలి. పరిశ్రమలను, ఎరువుల ఫ్యాక్టరీలు మొదలగు వాటిని విరివిగా స్థాపించాలి.

18 సాంఘిక నిషేధముల నన్నిటినీ శిక్షార్హం చేయాలి.

19. క్రిమినల్ ట్రైబ్సు ఆక్టును పూర్తిగ రద్దుచేయాలి.

20. వాక్సభ పత్రికా స్వాతంత్ర్యములను పూర్తిగా నెలకొల్పాలి. రైతులకూ, కూలీలకూ, జాతీయతకూ విరుద్ధమగుఅన్నిచట్టములను, ముఖ్యంగా ఇండియన్ పీనల్‌కోడులోని 109, 110 సెక్షన్లను రద్దుచేయాలి. జ్యాడిషియరీని, ఎగ్జిక్యూటివ్ డిపార్టుమెంటు నుండి విడదీయాలి. శిక్షా స్మృతిని సంస్కరించాలి.

21. వయోజన వోటింగుహక్కుఉండాలి.

22. రైతు సంఘాలను గుర్తించాలి.

సవరణ

క్రిందటిసంచిక ఆఖరుపేజీలో ఉత్తమఆంధ్ర జాతీయగీతాన్ని నిర్ణయించవలసిన నిర్ణయకర్తలలో శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారి పేరులేదు. అది పొరపాటు. 7గురునిర్ణయకర్తలలో వారుకూడా ఒకరు. వారు బెజవాడ సమావేశానికి వచ్చి చర్చలో పాల్గొన్నారు.

ప్రజాశక్తి

కమ్యూనిస్టులపై ఆరోపణలకు భులాభాయి జవాబు

గాంధీ - జోషి ఉత్తరప్రత్యుత్తరాలు

బిర్లాగృహం
మౌంటుప్లెజెంటురోడ్డు,
బొంబాయి
21 ఆగస్టు 194[illegible]

ప్రియమైన జోషీ,

అడ్వొకేటు భులాభాయిదేశాయిగారు దీనితో జతచేర్చిన తమనిర్ణయాన్ని నాకునిన్న అందజేశారు. కొంతకాలంక్రిందట మీకోర్కె ప్రకారం అతనికివ్వబడిన కాగితాలపైఆ నిర్ణయం ఆధారపడి వుందనే విషయం మీకూ తెలుసు.

ఈ నిర్ణయం వచ్చింది కాబట్టి దాని విలువ ఏమైనప్పటికీ, దానిని ప్రకటించే హక్కు మీకువుంది. మీ పార్టీ అనుసరించే పద్ధతులు విచక్షణ లేకుండా వుంటాయనీ, హింసను ప్రయోగించుతారనీ కాంగ్రెసు వాదులు నా చెవులలో ప్రతిరోజు వార్తలను కురిపిస్తున్నారు. భులాభాయికి అందచేయబడిన లేఖలపైన (అప్పటికినాకు చేరినవన్నీ) అతని అభిప్రాయంఆధారపడివున్నప్పటికీ,దానిని అంగీకరించడం నాకు కష్టమవుతోంది. కాని నేను ఒకవైపుసాక్ష్యంపైనే ఆధారపడి మీపార్టీపై తీర్పు చెప్పజాలను. అదిగాక ఒక అభిప్రాయానికి రావడానికి అవసరమైనవన్ని సాక్ష్యలను సాకల్యంగా పరిశీలించడానికి నాకు యిప్పుడు తీరికలేదు.

నాకు తెలిసినంతవరకు కాంగ్రెసు వాదులకు మీ పార్టీకి మధ్య ద్వేషం ప్రబలుతోంది. పార్టీని గురించి కాంగ్రెసువాదుల అభిప్రాయం దృష్టిలో వుంచుకొని ఏది ఉచితమైన మార్గమని తోస్తుందో మీరే నిర్ణయించుకోవాలి.

దీనితో పంపుతున్న వాటినిమీరుప్రకటించినచో యీ లేఖను కూడ దయచేసి దానితో ప్రకటించండి.

మీ
ఎం. కె. గాంధి

మహాత్మాగాంధీ యిచ్చిన కాగితాలపై శ్రీ భులాభాయిదేశాయి అభిప్రాయం

1944 మే 8 వ తేదీ — జూన్ 11 వ తేదీల మధ్య నడచిన కాగితాలనుబట్టి ఒక విషయం బోధపడుతుంది. శ్రీ పి. సి. జోషి (కమ్యూనిస్టుపార్టీ నాయకుడు) గాంధీమహాత్ముణ్ణి జుహూలో కలసికొన్నట్లు తెలుస్తోంది. 1944 జూన్ 11 వ తేదీన పి. సి. జోషికి ఆయనఒక జాబు వ్రాశారు. దానిలో అదివరకేతమమధ్య జరిగిన చర్చలసర్యవసానంగా గాంధీజీ జోషీకి ఐదుప్రశ్నలు పంపారు. వాటికి జోషీగారు 1944 జూన్ 14 వ తేదీన సమాధాన మిచ్చారు. 1944 జూలై 30 వ తేదీన గాంధీజీ పంచగనినుంచి యింకో జాబును జోషీకి వ్రాశారు. తరువాత గాంధీజీ బొంబాయి వచ్చారు. 1944 సెప్టెంబరు 15 వ తేదీన జోషీకి ఒక జాబు వ్రాశారు. దానిలో గాంధిగారు తమ ఉత్తర ప్రత్యుత్తరాలకు ఆధారమైన కాగితాలను నాకు (భులాభాయికి) యివ్వామని తెలియజేశారు.

ఉత్తర ప్రత్యుత్తరాలలో ఉదహరింపబడిన లేఖలు యివి :

(ఏ) 1944 జూలై 14, 15 తేదీలలో శ్రీ కాశేశ్వరరావు గారు వ్రాసిన రెండు లేఖలు.

(బి) 1944 జూన్ 17, 27, 29 తేదీలలో శ్రీ గుల్జారిలాల్‌నందాగారు వ్రాసిన లేఖలు.

(సి) 1944 జూన్ 13 వ తేదీన శ్రీ ఎం. ఆర్. మసానీగారు వ్రాసినజాబు, పంపిన రెండు కరపత్రాలు.

(డి) 1944 జూలై 20 వ తేదీన శ్రీ సోమారాం పరీఖ్, శ్రీ హరిహర్ ఠాకూర్ గార్లు పంపిన స్టేటుమెంట్లు. శ్రీ అశ్వనీ కుమార్‌వ్యాస్‌గారు 1944 జూలై 29 వ తేదీన పంపిన స్టేటుమెంటు.

(ఇ) తంజావూర్ స్పెషల్ జైలులో జరుపబడినదని చెప్పబడుచున్న ఎంక్వైరీ రిపోర్టు - దీనికి తారీఖు లేదు.

(యఫ్) 1942 పోరాట సమయంలో కమ్యూనిస్టుపార్టీ బొంబాయిలో జరిపిన కార్యకలాపాలను గురించినరిపోర్టు(సైపుచేసినది).

ఉత్తర ప్రత్యుత్తరాలను నేను అర్థం చేసుకున్నదాన్నిబట్టి శ్రీ జోషీకి పై లేఖలు పంపబడలేదని బోధపడుతోంది. 1944 జూలై 14 వ తేదీన శ్రీ కాశేశ్వరరావుగారు వ్రాసిన లేఖలోని భాగాన్ని మాత్రమే జోషీకి పంపారు. ఇది 1944 జూలై 30 తేదీన గాంధీజీ వ్రాసిన లేఖతోబాటు పంపబడింది. కాశేశ్వరరావు గారిచే వ్రాయబడిన ఆలేఖాభాగంలో వెల్లూరు జైలులో జరిగినదని చెప్పబడిన మీటింగు విషయమై ఉదహరించబడింది. ఆలేఖలో చేయబడిన ఆరోపణలు యివి :

(1) కమ్యూనిస్టుపార్టీ సభ్యులు (వారికి యిష్టమున్నా లేకపోయినా) మాంసం తినవట్లు నిర్బధించబడిరట

(2) వారు తమ ఉపన్యాసాలలో స్త్రీ - పురుష సంబంధాలలో అరాజకత్వాన్ని ప్రోత్సహించే వారట.

(3) వారి అభిప్రాయాలు సత్యానికి, అహింసా తత్వానికి, కాంగ్రెసుకూ వ్యతిరేకమట.

మొదటి రెండు ఆరోపణలు వెల్లూరు జైలులో బయటపడ్డాయనీ,ఎక్కడో ఒకచోట (బెజవాడ కాబోలు) జరిగాయనీ, చెప్పడం తప్ప ఆరెండు ఆరోపణలకు ఎట్టి ఆధారమూ లేదు. వానిలో దేనినీ బలపరచడానికి తగిన కారణం కనిపించదు. నేను బొంబాయిలో కమ్యూనిస్టులనుఎరుగుదును,వారినిస్వయంగా చూచాను. వారిప్రవర్తన పైరెండు ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని రుజువుచేస్తుంది. వారిలో చాలమంది మాంసం తిననే తినరు. కొలదిమంది మాత్రం అప్పుడప్పుడు తింటారు. వారిపై కూడ ఎట్టి నిర్బంధం లేదు. ఇచ్ఛాపూర్వకంగానే వారలా చేస్తారు. వారి ప్రవర్తనలో స్త్రీ-పురుష సంబంధమైన అరాజకత్వ చిహ్నాలు నాకేమాత్రం కనబడలేదు. నాకు తెలిసినంతవరకు యీ విషయాలలో వారి ప్రవర్తన గౌరవ ప్రదంగా వుంది.

శ్రీ మసానీగారు వ్రాసిన లేఖలో చేయబడిన ఆరోపణ ఏమంటే : కమ్యూనిస్టులు కాంగ్రెసు సోషలిస్టుపార్టీలో చొరబడి ఆక్రమించుకొంటానికి ప్రయత్నించారని. నేను శ్రీ జయప్రకాశ్ వ్రాసిన కరపత్రాన్ని చదివాను. రెండోది బహుశా : మసానీగారే వ్రాసి వుంటారను కొంటాను. అదికూడ చదివాను. అవి కేవలం కమ్యూనిస్టుల యెడల కాంగ్రెసు సోషలిస్టుల వ్యతిరేకతను మాత్రం బయట పెడతాయి. తమ కాంగ్రెసు సోషలిస్టు పార్టీలోకి కమ్యూనిస్టులను చేరనివ్వరాదనీ, ఆక్రమించుకో నివ్వరాదనే కోర్కెను వెల్లడించుతాయి.

శ్రీ గుల్జారిలాల్ నందాగారు వ్రాసిన లేఖలలో ఆరోపణలు ఏమిటంటే : యుద్ధకృషిని బలపరచడం కమ్యూనిస్టుల పాలసీ. ఈ ఆశయాన్ని అమలుజరుపడానికి కమ్యూనిస్టులు సమ్మెలను వ్యతిరేకించారు. యుద్ధానుకూల ప్రచారం చేశారు. శ్రీ నందాగారి లేఖనుబట్టి కమ్యూనిస్టుపార్టీ టెక్నిక్ (కార్యవిధానం) మారిందట. కాంగ్రెసు సభ్యులుగా చేరి వారు కాంగ్రెసుపాలసీని మార్చడానికి ప్రయత్నిస్తారట. సోవియట్ రష్యాలోని స్టాలినిస్టు ప్రభుత్వానికిఏజెంటుగాకమ్యూనిస్టుపార్టీ ఈ దేశంలో పని చేస్తూందనుట ఎంతవరకు నిజమో చెప్పడం కష్టం. శ్రీ జోషీగారి సమాధానమేమిటంటే; భారత కమ్యూనిస్టుపార్టీ, తన ఆశయాలు రష్యాలోను, తదితర దేశాల్లోని కమ్యూనిస్టుపార్టీల ఆశయాలతో ఏకీభవిస్తున్నప్పటికీ, స్వతంత్రంగానే పని చేస్తూందని అంటారు. దీనికి ఆధారంగా స్టాలిన్ అంతర్జాతీయ కమ్యూనిస్టుపార్టీని రద్దుచేశాడనే విషయాన్ని జోషీగారు చూపారు.

పరీఖ్ వగైరాలువ్రాసినలేఖలు (డి) 1942 ఆగస్టులో నాయకుల అరెస్టు అనంతరం సమ్మె ప్రచారం చేస్తున్న కాంగ్రెసు సభ్యులకు వ్యతిరేకంగా కమ్యూనిస్టుపార్టీ సభ్యులు పనిచేశారని ఆరోపించాయి. యూరపు యుద్ధాన్ని తాము ఎందుకుప్రజాయుద్ధమని పిలుస్తున్నారో జోషీగారుస్పష్టంగా చెప్పారు. గాంధీజీ 1944 జూలై 30వ తేదీన వ్రాసిన లేఖలో తామ ప్రజాయుద్ధ వాదంతో భేదించుతున్నానని వ్రాశాడు. కాని 1942 ఆగస్టు 9 తరువాత కాంగ్రెసు అనుసరించిన పాలసీకి, అభిప్రాయాలకు వ్యతిరేకంగా ప్రచారం చేయడం కమ్యూనిస్టు పార్టీదృక్పథమూ, అభిప్రాయమూ అయినట్లుగా కన్పించుతోంది.

మహాత్ముడు 1944 జూలై 30వ తేదీన వ్రాసిన జాబులో ఉదహరించిన లేఖలు (ఇ యఫ్.) గాంధీజీకి పంపబడ్డాయి. వాటిని శ్రీ జోషీగారి దృష్టికి తేలేదు (పంపలేదు.) ఆ కాగితాలలోని ఆరోపణలకు, దృక్పథాలకు సమాధాన మిచ్చే అవకాశం జోషీగారికి యివ్వనేలేదు.

బొంబాయి
20-8-45.
భులాభాయి-జె-దేశాయి.

జోషీ జాబు

బొంబాయి
5 సెప్టెంబరు 1945

ప్రియమైన గాంధీజీ,

ఆగస్టు 21వ తేదీన మీరు వ్రాసిన జాబు, దానితోపాటు పంపబడిన శ్రీ భులాభాయిగారి నిర్ణయానికి, నావందనాలు. గత పదిరోజులుగా మా సెంట్రల్ కమిటీ మీటింగులో నిమగ్నుడనయి వుండుటచే, మీకు వెంటనే జవాబు యివ్వలేకపోయాను.

భులాభాయిగారి నిర్ణయాన్ని మీరు నాకు పంపినందుకు కృతజ్ఞుణ్ణి. ఆ నిర్ణయం తెలియజేయడానికి వారికి ఒక సంవత్సరం పట్టింది. కాని 'జడ్జి'గారు 'ముద్దాయిని' తనపై ఉన్న ఆరోపణలకు జవాబుచెప్పడానికి, లేదా తనపై తెలిపిన సాక్ష్యాన్ని పరిశీలించే అవకాశమైనా ముద్దాయికి కలుగజేస్తారని ఆశించాను. మీరు శ్రీ కాశేశ్వరరావుగారి లేఖలో కొంత భాగాన్ని మాత్రమే నాకు పంపారు. ఈ విషయాన్ని శ్రీ దేశాయిగారు తమ 'అభిప్రాయం'లో కూడ గుర్తించారు. కాని, మీరు గాని, శ్రీ దేశాయిగారుగాని ఆ వాక్యమెందులను నాకుపంపనందుకు విచారపడుతున్నాను. ఇప్పటికైనా వాటి కాపీలను నాకు పంపమని మనవి చేస్తున్నాను. మన జాబులతోపాటు వాటిని కూడా నేను ప్రకటించగలను. మేము యింతగా ఎందుకు కోరుతున్నామంటే, మాకు వ్యతిరేకంగా వ్రాసినవారి లేఖలను ప్రకటించి తేగాని కమ్యూనిస్టు వ్యతిరేకుల బండారం బట్టబయలవుతుంది.

మాపై వేయబడిన కొన్ని అగౌరవమైన ఆరోపణలను మీరు నాకు పంపారు. నేను మా పార్టీ తరఫున అవి నిరాధారమైనవని రుజువుచేయడానికి వీలైన పద్ధతులన్నిటినీ సూచించాను. కాని ఉత్తర ప్రత్యుత్తరాలు జరుగుతూ ఒక సంవత్సరం గడచిపోయాక మీరు, "సాక్ష్యాన్ని పరిశీలించడానికి తీరిక లేదని" చెప్పారు. మీరు పెద్దలు, చాల పని వుంటుందని ఎవరికి తెలియదు? కాని ఆ చెడు ఆరోపణలను గురించి నాకు వ్రాసేముందు, యువకులమైన మాకుకూడా ఆత్మగౌరవం అనేదివుంటుందని మీరుజ్ఞాపకముంచుకోవలసింది. ఏమైనప్పటికి తమరు "నేను ఒక వైపు సాక్ష్యంతోనే మీ పార్టీపైన తీర్పు చెప్పను" అన్నందుకు నేను కృతజ్ఞత తెలుపుచున్నాను.

కాంగ్రెసువాదులమంచి మా పార్టీ విచక్షణ రహితంగా వర్తించుతూందని మీ చెవులలోకి రోజూ వార్తలు కురుస్తున్నాయని తమరు తెలియజేశారు. నేను మరల ఒకేవిషయాన్ని కోరుతున్నాను. ఆ (మిగతా 9 వ పేజీలో)

బాల బాలికలకు

అబ్బాయిలూ ! అమ్మాయిలూ !

క్రిందటి పత్రికలో మనం ఆటంబాంబు విషయమై నేర్చుకున్నాం. దానిని గురించి పత్రికలలో జరుగుతున్న తర్జనభర్జనలను గురించి చర్చించుదాం.

ఇదెక్కడి ఆటం బాంబయ్యా ! ప్రళయంబాంబు ! ! దీని విషయమై పరిశోధనలు కట్టిపెట్టండయ్యా యింతటితో అంటున్నారు ఛాందసులు. పరమాణు శక్తి ప్రయోగాన్ని నిషేధించాలని కొందరు వాదించుతున్నారు. ప్రళయంబాంబును గురించి తెలిసిన ప్రతి శాస్త్రజ్ఞుని చంపివేసి, ప్రళయబాంబును మానవప్రపంచ స్మృతిపథం నుంచి తీసివేయాలని కొందరు వాదించుతున్నారు.

సామ్రాజ్యవాదులకు రాత్రివేళ నిద్రలో కమ్యూనిస్టు పెనుభూతం కనిపించుతూ ఉంటుంది. వారేమి చెబుతున్నారు? ఈ రహస్యాన్ని సోవియట్ యూనియన్‌కు అందనివ్వరాదట! బ్రిటను, అమెరికాలు ఆటం బాంబు సూత్రాన్ని గోప్యంగా దాచివుంచుకోవాలని సలహా చెబుతున్నారు.

కాని అది సాధ్యంకాదు. పరమాణువుయొక్క శక్తిని తెలియజేసే విజ్ఞానాన్ని ఎవరూ దాచుకోలేరు. ఎవరూ దాని శక్తిని అరికట్టనూలేరు. పరమాణువును బ్రద్దలుకొట్టడానికి జరిగే పరిశోధన ఏ సూత్రాలపై జరుగుతూందో లోకమంతటికి తెలుసు. మీరు కూడ క్రిందటివ్యాసంలో చదివారు. ఏదేశమైనాసరే, ఒకయేడాది వ్యవధిలో ప్రళయం బాంబును నిర్మించగలుగుతుంది. కావలసిందల్లా పుష్కలంగా ధనం. ఆటం బాంబు నిర్మాణానికి కావలసిన సంపద, పరికరాలు బ్రిటను, అమెరికా, రష్యాలకు వున్నాయని ఈ పరిశోధనలో పాల్గొన్న ఆంగ్ల శాస్త్రజ్ఞులే అంగీకరించారు.

ప్రళయానికి దారితీసే యీ పరిశోధనలను కట్టిపెట్టండనే వాదనలో పసలేదు. మానవుడు కొత్తగా అగ్నిని కనిపెట్టాడనుకోండి. ఆఅగ్ని కొంపలు తగులపెట్టడానికి పనికొస్తుంది కాబట్టి అగ్నే మనకువద్దు-అని మన పూర్వులు అన్నారనుకోండి! అప్పుడు మానవులు యింత నాగరికతను నిర్మించగలిగేవారా? అడవులలో తక్కిన జంతువుల్లాగానే ఉండిపోయేవారు! పూర్వం నిప్పును కనిపెట్టడమనేది మానవ జీవితంలో గొప్పవిప్లవాన్ని తీసుకొచ్చింది. నాగరికతను నిర్మించగలిగారు. అట్లాగే డైనమైట్ చేయడం. ఆవిరియంత్రం నిర్మించడం కూడ మానవజీవితంలో ఎన్నో మార్పులు తెచ్చాయి. వీటిని మానవాభ్యుదయానికి ఉపయోగించనూవచ్చు. మారణ సామగ్రినితయారుచేయడానికి ఉపయోగించనూవచ్చు. కొంపలకు నిప్పుపెట్టవచ్చుననే భయంతో నిప్పు వాడకాన్ని మానడం ఎలాతప్పో, వీటిని వాడరాదనడంకూడ అలాగే తప్పు. మూర్ఖులు దుర్వినియోగం చేయకుండా చూడటం మానవులందరి ధర్మం. అలా చేస్తేనే నాగరికత పెంపొందుతుంది. మానవాభ్యుదయం జరుగుతుంది. పరమాణువు శక్తిని కూడా అలాగే మానవాభ్యుదయం కోసం వినియోగించవచ్చు.

ఇంక తమ విజ్ఞానాన్ని, పరిశోధనలను, మారణహోమంచేసే ప్రళయం బాంబు నిర్మాణానికి వినియోగించుతున్నారని సైంటిస్టులపై వేసే నిందను పరిశీలించుదాం. అసలు యీ ఆరోపణ ఎంతవరకు నిజం? ఆమాటకొస్తే, పరమాణువును బ్రద్దలుచేయడానికి పరిశోధనలు జరుపుతున్న శాస్త్రజ్ఞులెవరూ ప్రళయంబాంబు విషయం తలపెట్టనేలేదు. పరమాణువు శక్తి విచ్ఛిన్నానికై వారు పరిశోధనలు చేశారు. దానిని కనుగొంటే, ప్రపంచ జీవనపరిస్థితులలో రాగల విప్లవపరిణామమే వారిలో ఉత్సాహాన్ని రేకెత్తించింది. ఆ శక్తిని ప్రపంచ విధ్వంసనకై వినియోగించవచ్చుననే రాక్షస ఆశ కాదు.

పరమాణు శక్తిని ఒకమంచికార్యసాధనకై వినియోగించిన, మొదటిశాస్త్రజ్ఞుడు లారెన్సు. అతడు దానిని జనుల ప్రాణాలను కాపాడటానికి వినియోగించాడు. నాశనం చేయడానికి కాదు. ఆయన కాలిఫోర్నియాలోని తన పరిశోధనాగారంలో కృత్రిమమైన కొన్నిస్వయంప్రకాశ పదార్థాలను తయారుచేశాడు. పరమాణువునుబ్రద్దలు కొట్టడానికి ప్రయత్నించి, రేడియం లాంటి స్వయంప్రకాశ పదార్థాన్ని 'లారెన్సు' కనుగొన్నాడు. కాన్సరు (రాచపుండు) మొదలైన భయంకరవ్యాధుల నిర్మూలనానికి యిది నేడు వినియోగపడుతూంది.

మనం అన్నంతినేటపుడు, ఆ పదార్థాలలోని ధాతువులు శరీరంలో ఏయే భాగాలకు పోతాయో మనకింతవరకు తెలియదు. తెలిస్తే, సరియైన ఆహారం తిని, ఏ రోగాలూ రాకుండా చేసుకోవచ్చు. ఆహారంలోని పరమాణువులను కొన్నిటిని భేదించితే, ఆహారాన్ని స్వయం ప్రకాశంగా చేయవచ్చు. ఆ ఆహారాన్ని ఒక మనిషి తిన్నాడనుకోండి! అది శరీరంలో ఏ భాగంలోకి పోయిందో పూర్తిగా మన కళ్ళకు కనుపించుతుంది.

'మణిసిల' అనే ధాతువు చాలకపోవడంవల్ల గొర్రెలకు ఒక రకం జబ్బు వస్తుంది. ఆ ధాతువు గొర్రె శరీరంలో ఎచటికి పోతుందో తెలియనంత కాలం, ఏవరూ ఏమీ చేయలేకపోయారు. కాని మణిసిలను స్వయంప్రకాశంచేసి, గొర్రెచేత తినిపించితే, అది దాని శరీరంలోకి ఎచటికి పోతుందో తెలుస్తుంది. తగిన చికిత్సచేయడం అప్పుడు సాధ్యపడుతుంది.

మన శరీరంలోని ఒక గ్రంధిలో కంతిబయలుదేరిందనుకోండి. ఆగ్రంధిలోకి ఏ ధాతువులు పోతవో తెలిసిందనుకోండి. ఆ ధాతువులుగల పదార్థాన్ని స్వయం ప్రకాశంచేసి తినాలి. ఆ పదార్థం ఆ కంతి వున్నచోటికి పోతుంది. స్వయంప్రకాశత కారణంగా, కంతి సమూలంగా నాశనమై పోతుంది.

పరమాణువుశక్తివలన కలిగే ఈ ఉపయోగాలన్నీ ఇప్పుడు ప్రయోగదశలోనే వున్నాయి. ఇందుకు కారణంఏమిటి? దీనిపై కోట్లాదిగాధనాన్ని వెచ్చించాలని ఏదేశం పట్టుబట్టి పోనదమే. ఈ శక్తిని సమీకరించితే, పెట్టుబడిదారీ దేశాలలో నిరుద్యోగ సమస్య ఎక్కువౌతుంది. దానివల్ల సామాజిక విప్లవం వస్తుందనే భయం వుంది. అందుకని పరమాణువుశక్తిని ఉపయోగించడానికి పెట్టుబడిదారుల పెత్తనంలోవున్న దేశాలు తగినంత కృషి చేయడంలేదు. సోవియట్ యూనియన్‌లో పరమాణువు శక్తిని మానవోపయోగం నిమిత్తం సేకరించడానికి కృషిచేయమని సోవియట్ నాయకుడు ఆజ్ఞాపించాడు. అపుడే పెద్దయెత్తున పరిశోధనలు సాగుతున్నాయి కూడ!

పరమాణువు శక్తిని మానవాభ్యుదయంకోసం వినియోగించితే, ప్రపంచంలో ఎన్నిమార్పులైనా తీసుకురావచ్చు. నిలువ నీడ లేకుండావున్న సహారా ఎడారిని నందనవనంగా చేయవచ్చునట! ఇప్పటికిమానవులు పరమాణువుశక్తిని కనుగొన్నారు. ఇంకా ముందంజవేసి దానిని సక్రమమార్గంలో వినియోగించాలి. ప్రపంచ సౌభాగ్యానికి పాటుపడాలి.

ముద్దుబిడ్డలారా! మీరంతా పెద్దవాళ్ళవుతారు. సైంటిస్టులవుతారు! రాజకీయ వేత్తలవుతారు. అప్పుడు పరమాణువుశక్తిని మానవాభ్యుదయం కోసం వినియోగించడానికి కృషిచేస్తారు కదూ!

— పొర్దమ్మ

ఇండియా భవిష్యత్తు

ఆరేండ్లుకర్వాత ప్రాయంగా
అణిగిన ప్రపంచసమరం
కష్టజీవి రక్తం
నూనెజేసి వెలిగించిన
జ్యోతులతో ముగిసెను.

అటు యూరప్
ఇటు చైనా
స్థాపించే ప్రజాస్వామ్య పరిపాలన
దూరపు కొండల్లో
ఊహించిన అమరత్వం
వీధుల ముందుకు త్రిప్పిన
చర్చిల్ ప్రజాస్వామ్య రాజ్యం
రూపుమాసి
నైజం గోచరమయ్యెను.

బల్లెంపోటులతో నడిచిన
బర్మా పరిపాలన,
బిల్లాలతో ముందడుగిడి
జపాను ఫాసిస్టు పెనుభూతాన్ని
వెనక్కు నడిపిన వీరుల,
స్వాతంత్ర్య బర్మా
సమర యోధుల.
రోజుకొక్క మరణం
స్వాతంత్ర్యపు హోమలో
చూచిన హిందూదేశం—
ప్రపంచ యుద్ధం
ముగిసిన యీ రోజున
తుపానులోని అలు.
చేతకందని గాలివడగ
పరపీడన చరిత్రచూచిన
వేలకొలది సిపాయాల్లో
పల్లని కొండన మనిగిన ఘట్టం •
దేశానికి తలవంపులు;

కోడెం నదరించే రైతూ
కర్షి సాగేసే కమ్మరి
హిందూ-ముస్లిం భేదంలేక
విప్లవ వైపల్యకై
తమ హృదయం కృంగించిరి.

సంఘ్యలాది నాయకులందరు
కూడిన సభలో
పరిపాలన తంత్రం
చూపిన సిండికేయ
భగవంతుని సంహారమని
తన్మయత్వంతో
ప్రజలంమాట అడుగున వెట్టిరి.

షష్టి పూర్తి నిండిన
మనస్వాతంత్ర్య సమరచరిత్రలో
హిందూ-ముస్లిం ఐక్యత కాక
హిందూ-ముస్లిం పోరాటానికి
చల్లని కొండదారుల బోసెను.

పకపకలాడిన పొట్టలు,
ఎముకలు కొరికిన రోగుల
పన్నెండు గంటలు పనిచేసే కూలీ,
అన్నదాతయగు రైతూ,
దేశానికి కళ్యాణం
మానవ ఐక్యంకై
మంచిబాటలు వెతుకుతున్నారు.

ప్రపంచ సమరం చూచిన
స్వాతంత్ర్య జ్యోతిని
మాదేశం త్వరలో చూచేరోజులు
స్వాతంత్ర్యం యిస్తారనికాదు,
స్వాతంత్ర్యం తెస్తామని చెప్పే
హిందూ ముస్లిం ఐక్యత -
కల్గినవాడే - కల్గినవాడే

• సిమ్లా సమావేశం

— సి. వి. కృష్ణారావు.

దినపత్రిక నిధివసూళ్లు

12.9.45 సంచికలో ప్రకటించిన
మొత్తం : 47,946-11-6

తూర్పుగోదావరి జిల్లా

రామచంద్రపురం తాలూకా

శ్రీయుతులు

నాలికొంత సత్యం, వంగలపూడి	10	0	0
కొడూరి సూర్యారావు, అముజూరు	5	0	0
చిట్టూరి వీరన్న ..	10	0	0
వేమూరి కాశీరామన్న ..	5	0	0
అముజూరు చిల్లరవసూళ్లు	38	8	0
సర్వతిని రామారావు, పాణంగిపల్లి	5	0	0
పాణంగిపల్లి చిల్లరవసూళ్లు	9	0	0
మొండగిండి చిల్లరవసూళ్లు	26	12	0
కోరిపెల్ల వుదయభాస్కర రామమూర్తి, వాకతిప్ప	10	0	0
అయ్య సోమయాజుల సుబ్బారావు పామర్రు	5	0	0
పామర్రు చిల్లరవసూళ్లు	1	0	0
కుక్కల వెంకన్న, వేలటూరు	10	0	0
కడలి సత్యం ..	5	0	0
కొప్పిసెట్టి బుల్లియ్య ..	10	0	0
గుండపు గవిరాజు ..	10	0	0
పాణంగి శేషయ్య ..	10	0	0
వర్తి నారాయణ ..	10	0	0
తేకి వీరభద్రం ..	5	0	0
కుక్కల మాచరయ్య ..	5	0	0
కడియాల అప్పన్న ..	5	0	0
రజకసంఘం ..	5	0	0
కుక్కల సుబ్బన్న ..	5	0	0
జుత్తుం కృష్ణమూర్తి ..	5	0	0
మొవమదల అప్పలస్వామి ..	5	0	0
కాకి వీర్రాజు ..	5	0	0
హరిజనసంఘం ..	5	0	0
కుక్కల వీరన్న ..	5	0	0
వాకంగి రామస్వామి ..	5	0	0
సోమసాని రుద్రయ్య ..	5	0	0
వేలటూరు చిల్లరవసూళ్లు	42	8	0
మేకా సట్టాలిరామయ్య, యేదిద	100	0	0
యేదిద చిల్లరవసూళ్లు	150	0	0

అమలాపురం తాలూకా

రమణం రామచంద్రరావు	10	0	0
కాటికాయల వెంకటరత్నం	10	0	0
కూనవరం గ్రామ యువజన సంఘ సభ్యుడు	30	0	0
అమలాపురం చిల్లరవసూళ్లు	20	0	0

పశ్చిమ గోదావరి జిల్లా

చింతలపూడి తాలూకా

శ్రీ కామమూరి సత్యనారాయణరెడ్డి యెర్రగుంటపల్లి	200	0	0
కుమ్మరి భీమిరెడ్డి - మల్లుగుంట	25	0	0
యెర్రాజు శేషాద్రి, ప్రగడవరం	10	0	0
సల్లా నరసింహమూర్తి, ఏలూరు టౌన్	10	0	0

కృష్ణా జిల్లా

బెజవాడ తాలూకా

శ్రీయుతులు

యేలమంచిలి వరంధామయ్య కొలవెన్ను	600	0	0
కొడాలి అదిశేషయ్య ..	500	0	0
ఒకసానుభూతిపరుడు, కొలవెన్ను	20	0	0
అనంతనేని వెంకటేశ్వర్రావు ..	10	0	0
అడుసుమిల్లి బాపయ్య ..	5	0	0
మిక్కిలినేని వరంధామయ్య ..	5	0	0
కొలవెన్ను చిల్లరవసూళ్లు ..	3	0	0
సూర్యదేవర గోపాలరావు చినపులిపాక	500	0	0
అక్కినేని సుబ్బారావు కంకిపాడు	200	0	0
గన్ని బసవరావు, కోట్లపల్లూరు	500	0	0
కనకమేడల మాధవయ్య పెనమలూరు	300	0	0
బెజవాడ జమలయ్య, కొడూరు	5	0	0
మద్దూరుగ్రామం చిల్లరవసూళ్లు	2	0	0

గన్నవరం తాలూకా

గుంటక అప్పిరెడ్డి పెదఓగిరాల	30	0	0
గుంటక కోటేశ్వరరెడ్డి	10	0	0
వట్టా రాజారావు, ఆత్కూరు	50	0	0
మాదల గోపాలకృష్ణయ్య	16	0	0
వందిపెరుగు మల్లికార్జునరావు కృష్ణాపురం	282	0	0
చిన్నమనేని రామచంద్రరావు	94	0	0
కాట్రగడ్డ రామారావు, వెల్దిపాడు	116	0	0

గుడివాడ తాలూకా

కాట్లూరి మంగపతిరావు కవుతరం	2000	0	0
మలిరెడ్డివెంకటరంగయ్య జొన్నపాడు	1000	0	0
శ్రీమతి పోలవరపు సీతారామమ్మగారు భట్లపెనుమర్రు	20	0	0

నందిగామ తాలూకా

సూర్యదేవర సీతారామయ్య నందిగామ	10	0	0
కుర్రా వీరాస్వామి కంచికచర్ల	5	0	0
దేవిరెడ్డి వీరాస్వామి ..	20	0	0

బందరు తాలూకా

మెట్ల వీరయ్య, పెడన	200	0	0
కప్పలదొడ్డి గ్రామపార్టీ కమిటీ	99	0	0
పృధ్వీకోట సుబ్బారాయుడు అయిదుకోళ్ళపల్లి	5	0	0
శేరిశెట్టి మల్లికార్జునుడు పోలవరం	5	0	0
కారుమర్తి కోట సుబ్బయ్య	6	0	0
పృధ్వీశ్యామలయ్య ..	5	0	0
పిచ్చుక నాగేశ్వరరావు ..	5	0	0
కట్టా సుబ్బయ్య ..	5	0	0
కె. వీరభద్రుడు ..	20	0	0
పిచ్చుక కోటసుబ్బయ్య ..	10	0	0
కె. కోటిలింగం ..	10	0	0
నాగాబత్తుల నాగేంద్రం ..	10	0	0
పిచ్చుక వీరభద్రుడు ..	5	0	0
నాగాబత్తుల కోటవెంకటశివయ్య	5	0	0
మొక్కల సోమయ్య ..	5	0	0
బిక్క విశ్వనాథం ..	5	0	0
పెర్నేటి రాములు ..	5	0	0
కారుమర్తి కోటవీరభద్రుడు ..	5	0	0
మల్లికార్జునరావు	50	0	0
కె. రాఘవేశ్వరరావు బందరు	80	0	0
కొసరాజు సుబ్బారావు ..	300	0	0
కె. నరసింహారావు, [illegible]	[illegible]	[illegible]	[illegible]
ఎం. రంగయ్య ..	5	0	0
పి. హెచ్. పిరాకారం ..	5	0	0
పి. హెచ్. చిట్టిబాబు ..	5	0	0
జి. సుబ్బారావు ..	5	0	0
పి. హెచ్. రంగదాసు ..	5	0	0
పి. హెచ్. వెంకటస్వామి ..	5	0	0
చిట్టిగూడూరు వ్య. కూలీలలో చిల్లరవసూళ్లు	18	4	0
పి. హెచ్. బోయకు ..	5	0	0

జిల్లాకమిటీద్వారా

పునాదిపాడు విద్యార్థిమహాసభలో చెప్పిన బుర్రకథద్వారా	25	0	0
పునాదిపాడు విద్యార్థిమహాసభలో బ్యాండు వాయించుటద్వారా	25	0	0

గుంటూరు జిల్లా

తెనాలి తాలూకా

శ్రీయుతులు

కొత్తపల్లి రంగారావు, అమృతలూరు	2200	0	0
ఒకపార్టీసభ్యుడు ..	500	0	0
కొత్తపల్లి పెదవెంకటేశ్వర్లు ..	500	0	0
పొట్టి వెంకటనారాయణ, దావులూరు	116	0	0
మల్లిపెద్ది జగపతిరావు, అమృతలూరు	50	0	0
బిడుగుదేవసహాయం, అమృతలూరు	8	0	0
మంచాల నరసింహారావు, కతెవరం	15	0	0
సంధ్యాబత్తుని సుబ్బారావు, చదలవాడ	5	0	0

రేపల్లె తాలూకా

యమ్. సుబ్బారావు అండ్ బ్రదర్సు బేతపూడి	400	0	0
పి. పద్మనాభయ్య, పల్లెకోన	200	0	0
మండవ వెంకటరామయ్య పల్లెకోన	100	0	0
డి. వెంకటసుబ్బయ్య ..	15	0	0
వి. వెంకటసుబ్బయ్య ..	10	0	0
పి. వెంకటసుబ్బయ్య ..	7	0	0
దాసరి హనుమంతరావు, రేపల్లె	20	0	0
పి. నాగభూషణం, వెల్లలూరు	60	0	0
పి. రాఘవయ్య, జూనియర్	30	0	0
బి. వీరాస్వామి ..	25	0	0
కె. వెంకట్రామయ్య ..	5	0	0
వి. సత్యనారాయణ ..	5	0	0
టి. సుబ్బారావు, బేతపూడి	5	0	0
రేపల్లె చిల్లరవసూళ్లు	3	0	0

బాపట్ల తాలూకా

దాసరి సాంబయ్య సచ్చలతాడివర్రు	50	0	0
బాపట్ల తాలూకా వెలపరిశ్రమ విరాళం	10	0	0

గుంటూరు తాలూకా

నెలకుదిటి గోపయ్య దొండపాడు	60	0	0
నెలకుదిటి కాశీ ..	5	0	0
కామ్రేడ్ పుల్లారెడ్డి కొరిటిపాడు	17	0	0

సత్తెనపల్లి తాలూకా

ఒక సానుభూతిపరుడు మాదల	210	0	0
పెదకూరపాడు	20	0	0
రావూరి కృష్ణారావు ..	6	0	0
చిల్లర వసూళ్లు	1	0	0

నర్సరావుపేట తాలూకా

అళ్ళ వెంకట సుబ్బయ్య గోరంట్లవారిపాలెం	116	0	0
శ్రీకృష్ణం వెంకటేశ్వర్లు చింతలూరిపేట	30	0	0
మేకపోతు పాపయ్య ..	10	0	0
మాండూరి గోవర్ధనరావు ..	5	0	0
చిల్లర వసూళ్లు ..	8	0	0
వందం లింగయ్య నర్సరావుపేట	5	0	0
శ్రమ విరాళం వగైరా ..	30	0	0

పల్నాడు తాలూకా

రామాపురం వసూళ్లు	67	12	0
కె. పరబ్రహ్మరాజు	10	0	0
కె. కమలమ్మగారు	10	0	0
ఆర్. నరసింహారావు	10	0	0
తాలూకాలో చిల్లర వసూళ్లు	4	0	0

జిల్లా కమిటీ

ఒక మహిళా కామ్రేడ్ (బంగారు గాజు)	44	10	9
పోడెం రంగయ్య (ఉంగరం)	20	0	0
ఒక సానుభూతిపరుడు పెండ్లి సందర్భంలో ఇచ్చిన ఉంగరం	24	0	0

నెల్లూరు జిల్లా

శ్రీయుతులు

యరబోలు సుబ్బయ్య, తలమంచి	10	0	0
జొన్నా కోటయ్య ..	10	0	0
కర్ణా రామచంద్రయ్య ..	15	0	0
పాలిచర్ల రమణయ్య, అలగానిపాడు	50	0	0
తలమంచి గ్రామం చిల్లర వసూళ్లు	30	12	0
దామినేని అక్కయ్య, ఇందుపూరు	10	0	0
ఏలూరు దశరథ రామయ్య ..	10	0	0
ఇందుపూరు చిల్లర వసూళ్లు	8	0	0

ఆత్మకూరు తాలూకా

పి. వి. సుబ్బారెడ్డి, కోలగట్ల	116	0	0
గుడి పెంచలయ్య, నాపూరుపల్లె	25	0	0
వాకిరి అన్నమ్మ, వాకిరి	5	0	0
సయ్యద్ మహమ్మద్, వాకిరి	5	0	0
శ్రీరాం వెంకటేశం, వాకిరి	10	0	0
ఎం. శంకరయ్య, వాకిరి	10	0	0
డి. వెంకయ్య, వాకిరి	5	0	0
శ్రీ మంతుల మాలకొండయ్య, తూర్పు కంభంపాడు	5	0	0
కొమ్మిరామయ్య పెండ్లిసందర్భంలో	30	0	0
కంపనేని నరసయ్య కంభంపాడు	20	0	0
పిద్దన వెంకటసుబ్బారెడ్డి, మాముదూరు	10	0	0
కమ్మినేని రాఘవులనాయుడు, పెళ్లేరు	5	0	0
సబబోతు సుబ్బరామయ్య, వోబులాయపల్లె	5	0	0
దామినేని మునెయ్య పెనుమాళ్లపాడు	5	0	0
వేమవరపు కొండయ్య ..	10	0	0
తాలూకా చిల్లర వసూళ్లు ..	8	0	0

(మిగతా 8వ పేజీలో)

దినపత్రిక నిధి వసూళ్లు

(7 వ పేజీ తరువాయి)

చిత్తూరు జిల్లా

రావిళ్ళవారిపల్లె

శ్రీయుతులు

చంద్ర దొరసామినాయుడు, గోవిందమ్మగారల వివాహ సందర్భంలో	15	0 0
డి. రామచంద్రనాయుడు, కమలమ్మగారల వివాహ సందర్భంలో	15	0 0
కొటిదల కృష్ణమనాయుడు	20	0 0
వి. రాజమ్మగారు	10	0 0
బాలసంఘం	1	12 0
చిల్లర వసూళ్లు	9	0 0
మ సుబ్రహ్మణ్యరెడ్డి, అమ్మగుంట, పుత్తూరుతాలూకా	10	0 0
తాతయ్యకాల్వ చిల్లర వసూళ్లు	3	8 0

కర్నూలు జిల్లా

శ్రీయుతులు

వి. హనుమంతరావు, కర్నూలు	5	0 0

పత్తికొండ తాలూకా

యల్. వెంకటప్ప, పత్తికొండ	250	0 0
నొమ్మంత్ర లక్ష్మీనరసయ్య ..	50	0 0
ఇద్దరు అభిమానులు ..	15	0 0
వి. ..ంబయ్య ..	10	0 0
పాకం చిన్న వెంకటరాములు (వివాహసందర్భంలో) ..	5	0 0
ఒక అభిమాని ..	10	0 0

నంద్యాల తాలూకా

శ్రీనివాసమూర్తి, పాణ్యం	10	0 0
యస్. సుబ్బారాయుడు, ఇతరులు	6	0 0
గుర్రెడ్డిగారు, పాణ్యం	10	0 0
వి. వి. నారాయణ, నంద్యాల	10	0 0
గొల్ల నాగన్న ..	5	0 0
సి. యమ్. వి. సుబ్బయ్య ..	5	0 0
యమ్. సుబ్రహ్మణ్యం ..	10	0 0
కోడి నరసింహం ..	100	0 0
ఉడిపి దేవదాసు ..	25	0 0
యస్. వెంగన్న ..	25	0 0
యస్. కె. నరాన్ ..	25	0 0
ఆర్. నారాయణ ..	25	0 0
శ్రీ వివేకానంద ఆయిల్ కంపెనీ ..	25	0 0
గుండం వెంకటరెడ్డి ..	5	0 0
అన్నపురెడ్డి చిన్నసుబ్బారెడ్డి	25	0 0
సి. వి. వి. సుబ్బయ్యశెట్టి ..	25	0 0
జి. నరసింహులు ..	5	0 0
మువ్వల పుల్లయ్య ..	10	0 0
ఆర్. రామచంద్రగౌడ్ ..	10	0 0
గోపు సుబ్బయ్య ..	5	0 0
యస్. ఆయ్యప్ప ..	5	0 0
యమ్. సుబ్బారాయుడు ..	5	0 0
జి. రామచంద్రయ్య ..	5	0 0
పి. కృష్ణమూర్తి. బి. ఎ. బి. యల్. ..	10	0 0
ఉప్పు చిన్ననాగసంగప్ప ..	10	0 0
నెరవాటి బాలసుబ్రహ్మణ్యంశెట్టి భూమాచిన్నరామయ్యశెట్టి ..	10	0 0
శ్రీవెంకటేశ్వరషెల్లింగు అండ్ అయిల్ కంపెనీ ..	50	0 0
నా..రెడ్డి ..	10	0 0
జి. సింకయ్య, గాంధీభవన్ ..	5	0 0
ఓడి.. వరసింగరావు ..	5	0 0
వంకదారి శేషయ్య ..	5	0 0
పద్మావతమ్మగారిద్వారా ..	5	0 0
పి. కొండారెడ్డి ..	25	0 0
ఇతరవసూళ్ళు ..	5	0 0
బి. ఎ. బసిరెడ్డి, బనవాపురం	30	0 0
సీలం పీరారెడ్డి, కోటకొండ	25	0 0
గోపిరెడ్డిసహా సంజీరెడ్డి,తొగరచీడు	10	0 0
మర్యాద వీరభద్రప్ప, నూనెపల్లె	5	0 0
మందాలపెద్ద సుబ్బారెడ్డి ..	5	0 0
భూమా రాయపురెడ్డి ..	15	0 0
పి. కొండయ్య ..	5	0 0
అభ్యుత యలమందయ్య, తిరువీధి సుబ్బారాయుడు ..	15	0 0
యలకూరు వాసుదేవయ్య ..	50	0 0
టి. వెంకయ్య ..	10	0 0
నారాయణ రంగయ్య ..	5	0 0
కె. కోటేశ్వరంశెట్టి ..	10	0 0
చిగిరంబొట్ల చిన్నవీరయ్యశెట్టి ..	5	0 0
ఇతర వసూళ్లు	6	0 0
డి. వీరరాజు గాజులపల్లె	5	0 0
యమ్. నటేశ అయ్యర్ ..	5	0 0
ఎ. సి. సుబ్బారెడ్డి ..	5	0 0
పి. ..వర్‌ఖాన్ ..	5	0 0
కె. ..త్యనారాయణరావు ..	10	0 0
జి. వెంకటరెడ్డి హరివరము	5	0 0
కేతిపల్లె పెద్ద గురప్ప కంపమల్ల	25	0 0
బలపనూరు గ్రామ రైతులు	100	0 0
యస్. వందిరెడ్డి, గోవవరము	25	0 0
ఏ రాతిబాలవెంకటరెడ్డి.గడిగరేముల	5	0 0
బి. యస్. రామచంద్రారెడ్డి ..	5	0 0
పైరెడ్డి చిన్న సీతారెడ్డి, కొలారు	10	0 0
పై రెడ్డి పుల్లారెడ్డి ..	40	0 0
పైరెడ్డి పెద్దశీతారెడ్డి ..	20	0 0
పైరెడ్డి శేషిరెడ్డి ..	40	0 0
నల్లల మునిశేషిరెడ్డి ..	40	0 0
పైరెడ్డి ఈశ్వరరెడ్డి ..	10	0 0
మందా బాలిరెడ్డి ..	5	0 0
యర్రం శివనాగిరెడ్డి, రాయమల్పూరు	10	0 0
ఆళ్లగడ్డ సుబ్బారెడ్డి ..	10	0 0
అళ్ళగడ్డ బాలిరెడ్డి ..	10	0 0
అల్లె సుంకిరెడ్డి ..	5	0 0
రెడ్డి నాగిరెడ్డి ..	10	0 0
ఆళ్ళగడ్డ వెంగల్‌రెడ్డి ..	30	0 0
ఇతరవసూళ్లు ..	15	0 0
ఆళ్ళగడ్డ వెంకటరెడ్డి, పులిమద్ది	20	0 0
చింతలపల్లి సుబ్బారెడ్డి ..	5	0 0
బోయపల్లె చిన్ననాగిరెడ్డి ..	3	0 0
బన్నూరు సుబ్బారెడ్డి ..	5	0 0
డి. ఈశ్వరయ్య ..	5	0
బోయపల్లె శంకరమ్మగారు ..	8	0 0
గుండం పుల్లారెడ్డి ..	10	0 0
ఇతరవసూళ్లు ..	12	0 0
చేగిరెడ్డి మద్దిలేటిరెడ్డి, ఎర్రగుంట్ల	20	0 0
రెడ్డి బుగ్గారెడ్డి ..	25	0 0
మద్ది శేటిరెడ్డి ..	3	0 0
ఎద్దుల సుబ్బారెడ్డి, చిందుకూరు	10	0 0
వల్లపురెడ్డి కృష్ణారెడ్డి ..	30	0 0
యమ్. వి. నారాయణ ..	5	0 0
మందా కాటన్న ..	5	0 0
బిత్తుల అంకిరెడ్డి ..	2	0 0

నందికొట్కూరు తాలూకా

జి. వెంకటరెడ్డి వెలుగోడుగ్రామం	250	0 0
అల్లె రంగారెడ్డి ..	25	0 0
అల్లె పెద్దిరెడ్డి ..	10	0 0
ఇందిరగారి వివాహ సందర్భంలో	10	0 0
పద్దమ్మగారి వివాహ సందర్భంలో	10	0 0
అన్నామలై విశ్వవిద్యాలయంలో చదువుకొనే ఆంధ్ర విద్యార్థులు	85	0 0
మొత్తం	63476	6 3

భట్టిప్రోలు విద్యార్థుల అవస్థలు

రేపల్లె తాలూకాలో (గుంటూరుజిల్లా) ఈసంవత్సరం నూతనంగా నాలుగుహైస్కూళ్లు స్థాపించబడ్డాయి. తాలూకాలో ఉన్న విద్యార్థి మానులందరూ ఎంతో సంతోషించారు. ఆదరంతో విరాళాలిచ్చారు. భట్టిప్రోలు స్కూలుకు సుమారు రు. 55 వేల విరాళాలు యివ్వటానికి ఉదారులు వాగ్దానం చేశారు. నేటి కమిటీ అవకతవకలవల్ల విరాళాలిచ్చే వారు కూడా డబ్బు యివ్వటానికి ముందుకు రావడంలేదు. కమిటీయొక్క నిరంకుశ ప్రవర్తనవల్ల విద్యార్థులు అనేక యిబ్బందులకు లోనవుతున్నారు.

స్కూలులో నేటివరకు విద్యార్థుల కవసరమైన బల్లలులేవు. అనేక క్లాసుల్లో కిందే కూర్చోవలసివస్తూంది. నేటివరకూ స్కూలుకు 12గురు ఉపాధ్యాయులు కావలసివస్తే 9 మంది మాత్రం ఉన్నారు. 1, 2, 3 ఫారములు "బి" సెక్షనులకు ఉపాధ్యాయులులేరు. ఉపాధ్యాయుల్ని నియమించే పద్ధతులలో కమిటీ వారు కుల, మత విచక్షణలు పాటించడంచేత. గవర్నమెంటు నిర్ణయించిన స్కేలు ప్రకారం జీతాలు యివ్వకుండా బేరాలాడటం ప్రారంభించడంవల్ల.ఉపాధ్యాయులుదొరకకుండాఉన్నారు.

స్కూలులో నేటివరకూ డ్రిల్లు మాష్టరు లేరు. ఆటస్థలం లేదు. కాని ఆటలరుసుం నిర్బంధంగా వసూలు చేస్తూనేఉన్నారు. లిటరరీ ఎసోసియేషన్ నేటివరకూ ఏర్పర్చలేదు. కాని డబ్బు వసూలు చేస్తూనే ఉన్నారు. నామకః 60 పుస్తకాలతోకూడిన ఒక లైబ్రరీ మాత్రం ఉంది. అది అయినా విద్యార్థులకు సంచదు. ప్రక్క గ్రామంనుంచి వచ్చే విద్యార్థులు భోజనం చేయడానికి యింతవరకూ టిఫిన్‌షెడ్ లేదు. దీని ఫలితంగా విద్యార్థులు మాగాని గట్లపైన, కాల్వగట్లపైన మండు టెండలో భోజనం చేయవలసి వస్తూంది. గవర్నమెంటు పద్ధ్యలకు ప్రకారం అర్ధజీతమీయాల్సిన ఆదిఆంధ్రులు, ముస్లింలు మొదలైన వారినుంచి కూడా పిండుజీతాన్ని వసూలు చేస్తూనే ఉన్నారు.

వీటన్నిటికితోడుయింతవరకూస్కూలులో నూతనంగా ఏర్పాటుచేసిన 4 వ ఫారానికి రికగ్నిషన్‌లేదు. కమిటీ పెద్దలు వెంటనే హైస్కూలుకు రికగ్నిషన్ ఇవ్వకపోయినోనేటి సంవత్సరం 4 వ ఫారం చదివిన విద్యార్థులకుఒకసంవత్సరం జీవితంవ్యర్థం అవుతుంది.

పై కోర్కెలన్నీ నెరవేర్చటానికి స్కూలుకు ధనం లేక పోలేదు. నేటికి 4 వేల రూపాయలు సేవింగ్సుసర్టిఫికెట్లుక్రింద,రు.12,300 డిక్లరేషన్లక్రింద14455/-గుంటూరు కోఆపరేటివ్ సెంట్రల్‌బ్యాంకులోను, పైగా మరికొంత ధనం కమిటీవారి చేతుల్లోను ఉన్నట్లురూఢిగా తెలుస్తూంది. స్కూలునుజిల్లాబోర్డుఆధీనంచేసి సక్రమంగా నడిపే పద్ధతుల్లో మరి ఒక్క 50 వేల రూపాయలు విరాళాలివ్వటానికి పెద్దలు సిద్ధంగా ఉన్నారు.

పై సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తూ, పెద్దల్ని విద్యార్థుల్ని సమీకరిస్తూన్న విద్యార్థి ఫెడరేషన్ మీద కమిటీ కార్యదర్శి ఐన గిరిరావుగారు పగబట్టారు. కాంగ్రెసు బురఖా తగిలించుకొని, విద్యార్థులలోచీలికలు తేవడానికి, విద్యార్థికార్యకర్తలమీద నిర్బంధ ప్రయోగించటానికి ప్రయత్నిస్తున్నారు.

తమ విద్యార్థుల్ని భట్టిప్రోలు స్కూలుకు పంపుతున్న పెద్దలందరూ స్కూలులోని అవకతవకల్ని అంతం చేయటానికి స్కూలును బోర్డు స్కూలుగా మార్చి, సక్రమంగానడవటానికి కృషిచలపాలి.

విద్యార్థుల కష్టనివారణకు కృషిచేస్తూన్న విద్యార్థి ఫెడరేషన్‌ను బలపరచండి.

యస్. వి. నరసయ్య,
కార్యదర్శి,
ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్

గుడివాడలో ఈద్‌పండుగ

ముస్లిం సామాన్యములో పాకిస్తాన్ యెడ అకుంఠిత విశ్వాసం

గుడివాడ పట్టణములోని ముస్లింలలో నూటికి 80 మంది ముస్లిం లీగులో చేరారు. మిగతావారు కూడ అండగా నిలబడతారు. వారంతా మొన్న ఈద్ పండుగనాడు ముస్లిం లీగ్ జండాక్రింద ఏకమై ఒకేచోట సమాజ చేశారు.

సాయంత్రం 5 గంటలకు దాదాపు 800 మంది ముస్లిం ప్రజాసామాన్యంతో బ్రహ్మాండమైన ఊరేగింపు బయలుదేరింది. డాక్టరు సాహెబ్‌గారి అధ్యక్షతక్రింద సమావేశము ప్రారంభమైంది. దాదాపు 1000మంది ప్రజలు హాజరయ్యారు.

ఎం. ఎ. అన్సారీగారిలా మాట్లాడారు.

"ముస్లిం లీగుకు బలములేదని ప్రచారము చేసే కాంగ్రెసు వాదులకు, హిందూ మహాసభవారికి, ఈరోజు మనం ఏర్పాటు చేసిన యీసభయే చక్కని సమాధానంచెబుతూంది. మనం ఆంధ్రరాష్ట్రంలో నూటికి 6 గురం మాత్రమే ఉన్నాము. పాకిస్తాన్‌వల్ల మనకు లభించేదేమీ లేకపోయినా, మన ముస్లింసోదరులు మెజారిటీ రాష్ట్రాలలోఅభివృద్ధికావాలని, స్వేచ్ఛను అనుభవించాలని, మనం కూడా కోరుతున్నాము. మైనారిటీగా ఉన్న ఇక్కడే లీగు ఇంత బలంగా ఉంటే ముస్లిం మెజారిటీ రాష్ట్రాలలో ఎంత బలంగా ఉంటుందో ఆలోచించుకోండి. ముస్లింలీగును చీల్చడం కోసం అనేక లీగేతర ముస్లిం సంఘాలు బయలుదేరినాయి. అవి జేబుసంఘాలుగాని, ముస్లిం ప్రజాసామాన్యం యొక్క సానుభూతిని చూరగొన్నవి కావు. నేడు ముస్లింల స్వతంత్రకాంక్ష హెచ్చింది. ఈరోజు కాంగ్రెసు. లీగులు కలిస్తే బ్రిటిషు సామ్రాజ్యవాదం మూట ముల్లె కట్టుకొని దారిపట్టాలిసిందే. ఈఐక్యత రావాలంటే ముస్లింలు కోరే స్వయంనిర్ణయ సూత్రాన్ని కాంగ్రెసు అంగీకరించాలి, అంతేగాని కాంగ్రెసు, లీగును మినహాయించి దేశ స్వాతంత్ర్య పోరాటంలో ధ్యేయగలిగిం దేమీలేదు.

"అప్పుడే, కాంగ్రెసువాదులు లీగుకు వ్యతిరేకంగా ప్రచారము ఎన్నికల కొరకు ప్రారంభించారు. ముస్లిం ప్రజకు తెలుసు, ఎవరికి ఓటువెయ్యాలో. లీగు ఒక కొండలాగా బలపడింది. దానిని విచ్ఛిన్నం చేయుటకు ప్రయత్నించేవారి గతి కొండను ఢీకొన్న పొట్టేలు లాగే అవుతుందిగాని లీగును కదల్చలేరు. మనం జిన్నాగారి నాయకత్వాన లీగు జెండా క్రింద ఏకమై పాకిస్తాన్ సాధించుదాం" అంటూ ముగించారు అన్సారీగారు.

తరువాత బెజవాడ మౌల్వీగారు మాట్లాడారు. అంత్యోపన్యాసముతో సభ ముగిసింది.

(6 వ పేజీ తరువాయి) జాబులు, రిపోర్టులు లేక మరేవైనా కానీండి-వాటి కాపీలను దయవుంచి నాకు పంపండి. వాటిని నేను మా పార్టీ పత్రికలన్నిటిలోనూ ప్రకటించుతాను. భారతదేశ పత్రికలన్నిటికి అందజేస్తాను. మన ప్రజలు వారంతటవారే తీర్పు చెబుతారు.

మమ్మలను గురించి మీకు చాలమంది కాంగ్రెసు వాదులచే లేఖలు వ్రాయునట్లు నేను కూడ చేయగలను. కాని అలాచేయడం మాపార్టీ ఆత్మగౌరవానికి తగినపని కాదని భావించుతున్నాను. మాపైనిందలువేస్తూ మీకు వ్రాసిన కమ్యూనిస్టు వ్యతిరేకులకు నేడు ప్రజలలో తాహతులేదు. ప్రజాసేవలో నేడు వారికెట్టి సంబంధంలేదు. అందు చేవారు ప్రజాస్వామ్యవాదులుకారు.ఫ్యూడల్‌జమీందారీపద్ధతి ననుసరించుతున్నారు. లేనిచో, వారు మాపై నిందలతో కూడిన నిటూరీలతో మీకాలం వృధాపుచ్చేకంటె తామే వాటిని ప్రజల ముందు ఎందుకు పెట్టరు? 'ఇ కాంగ్రెసు వాదులు' వ్రాస్తున్నట్లుగా అసభ్యంగా ప్రవర్తించే పార్టీ ఎప్పుడూ ప్రజలలో నిలబడలేదు, వృద్ధిపొందజాలదుకూడ. మన ప్రజలయెడ దిమ్మతిరేటులకుండే విశ్వాసం మనకుంటే, ఫలితం వేరుగావుంటుందని ఎవ్వుడూ అనలేము.

అంతున తేలదిన ఆరోపణ ఏమిటంటే, మాతో విభేదాలున్నవారిమీద మాపార్టీ దౌర్జన్యం ప్రయోగించుతుందని. ఈ ఆరోపణకు మేము బహిరంగంగా పత్రికలలోనే సమాధాన మిస్తున్నాము. ఆరోపణలు ఎన్నయినా చేయవచ్చు. కాని అబద్ధం యదార్థంముందు నిలబడజాలదు. మీరు మోహన్ కుమారమంగళం ద్వారా ఆంధ్రలోను, కేరళలోనూ ఏమి జరుగుతోందో - ఎందువల్లనో, తెలిసికొనవచ్చును. కమ్యూనిస్టుపార్టీ యితర రాజకీయ పార్టీలన్నిటికంటె డిసిప్లిను గలిగిన పార్టీ కాకపోతే, గతవారం బొంబాయిలో ఏమి జరిగేదో మీకు బోధపడేది. పరేల్ (కార్మికపేట) గిర్గాం (షాహుకార్లున్నపేట) పైకి దాడివెడలేది. రెండోవైపున హిందూ - ముస్లిం కొట్లాట వచ్చేది. కాని మా పార్టీ శాంతిని కాపాడటంవల్లనే, అలా జరుగలేదు.

కాంగ్రెసువాదులలో కొందరికి మాపార్టీపై ద్వేషముంది. నిజం తెలుపుటద్వారా, వారి దేశభక్తికి విన్నవించుటద్వారా,వారికి జవాబు చెబుతాము. నేటిపరిస్థితులు ఖేదం కలిగించుతున్నాయి. కాని మాకు సోదర కాంగ్రెసు వాదులయెడలఎంతో విశ్వాసముంది.నిందలు, అబద్ధాలను సత్యాలతో. ఎదుర్కోవడంద్వారా దురభిప్రాయాలను తొలగించుతాము. ఎదురీతవలె యీ కర్తవ్యం కష్టసాధ్యమైనదే; అయినప్పటికీ, వదలివేయం. మేము నిందలు వేయము, దుర్మార్గాలను అవలంబించము. మేము తప్పక జయించుతామనే విశ్వాసం మాకుంది.

మీ ఆరోగ్యం బాగుపడుతూందని ఆశించుతాను. మోహన్ సంభాషణ మమ్మలను అర్థం చేసుకోడానికి వినియోగపడుతుందని ఆశించుతాను.

గౌరవప్రదమైన వందనాలు.
పి. సి. జోషి

గాంధీజీ జవాబు

ప్రకృతి చికిత్సాలయం.
6 తోడీవాలా రోడ్
పూనా: 8 సెప్టెంబరు 1945

ప్రియమైన జోషీ,

మీరు 5 వ తేదీన వ్రాసినజాబు అందినది. నేను కుమార మంగళంతో మాట్లాడాను. మన ఉత్తరప్రత్యుత్తరాలను పొడిగించాలని నేను కోరుటలేదు. మీపార్టీ కార్యకలాపాలను పరిశీలించడానికే నేనింత శ్రద్ధ తీసుకున్నందుకువిచారంవెలిబుచ్చమనినన్నుఅహ్వానించుతున్నారా-అన్నట్లుగా మీజాబు కల్పించింది. మీ ఆహ్వానం ఎమైనప్పటికీ, నేను స్వయంగా నిర్మించుకున్న పరిమితులలోనే నా మార్గాన నేను వెళ్ళవలసి యుంటుంది.

హృదయ పూర్వకమైన
అభివందనాలతో
యం. కె. గాంధి

జోషీ జాబు

ప్రియమైన గాంధీజీ,

సెప్టెంబరు 8 వ తేదీ జాబుకు వందనాలు. నేటి పరిస్థితులలో మనం నేటివరకు చర్చించిన విషయాలపై ఉత్తరప్రత్యుత్తరాలు ఇంకా కొనసాగించడంవల్ల ఉపయోగం లేదని నేను మీతో ఏకీభవించుతున్నాను.

మీరు కుశలంగావున్నారని ఆశించుతున్నాను.

గౌరవప్రదమైన అభివందనాలతో
పి. సి. జోషి

రాష్ట్ర షెడ్యూల్డు జాతుల క్రైస్తవ ఫెడరేషన్ కోర్కెలు

రాష్ట్రీయ ప్రథమ, షెడ్యూల్డుజాతుల క్రిష్టియన్ ఫెడరేషన్‌ప్రతినిధు లసమావేశము శ్రీఎం.కాంతయ్యగారిఅధ్యక్షతన 10-9-45న ఏలూరులో జరిగింది.

కార్యదర్శిగారి రిపోర్టు వినిపించిన తరువాత తూర్పుగోదావరిజిల్లా వ్యవసాయకూలీ సంఘ కార్యదర్శి జి. జీవరత్నంగారు మాట్లాడుచూ, షెడ్యూల్డు తరగతుల క్రైస్తవ ఫెడరేషన్ యొక్క నిర్మాణమును గూర్చియు, ప్రస్తుత రాజకీయ పరిస్థితులను గూర్చియు, వివిధ జాతుల స్వయంనిర్ణయ హక్కును గూర్చియు ఉపన్యసించిరి.

ఆల్‌ఇండియా క్రిష్టియన్ ఫెడరేషన్‌లో నుండి షెడ్యూల్డు జాతుల క్రిష్టియన్ ఫెడరేషన్ విడిపోవుటకు ఎంతమాత్రము ఇష్టపడదనియు, పై ఫెడరేషన్‌లో షెడ్యూల్డు క్రిష్టియన్ ఫెడరేషన్ ఒక శాఖ మాత్రమే ననియు, షెడ్యూల్డు తరగతులవారికి ప్రస్తుతమున్న హక్కులు షెడ్యూల్డు క్రిష్టియన్ ఫెడరేషన్ వారికి కూడ యివ్వవలెననియు ప్రభుత్వంచే గుర్తింప చేయవలసినదిగా తీర్మానించబడింది. ఆల్‌ఇండియా క్రిష్టియన్ ఫెడరేషన్ వారిని కూడా పై విధంగా కోరాలని తీర్మానించబడింది.

షెడ్యూల్డు జాతుల నాయకులైన అంబేద్కర్‌గారి పర్యటనములో (1943)వారితో సంభాషించినపుడు "అవసరమైన సహాయం చేస్తాము"ని వారుసంతోషముగావాగ్దానంచేసిరి. కనుక వారి సహాయమునుకూడ పొందవలసియున్నదని తీర్మానించారు.

'ఏశక్తిఅడ్డువచ్చినా,ఢీకొంటాం'

అఖిల భారత నిమ్నజాతుల ఫెడరేషన్ పత్రికయైన "సి ఫు ల్స్ హె రా ల్డ్" సంపాదకులు శ్రీ మట్టా వీరాస్వామిగారు మద్రాసునుంచి 'ప్రజాశక్తి'కి యిలా రాశారు:

"జాతశక్తిని కాపాడు క్రొత్తపత్రికలున్నయి. యితరులు చేసే ప్రతి కార్యం దేశద్రోహచర్య అంటూ అందించడం, కాంగ్రెసేతర శక్తులన్నీ బ్రిటిష్ ఏజంట్లని తమ పత్రికలద్వారాను - ఉపన్యాస వేదికలమీంచి దూషించడం, కాంగ్రెసునాయకులకు పరిపాటైంది.

"మా ఫెడరేషన్‌మీద ఉన్న ఉక్రోశమే యిటీవల కొవ్వూరులో తీవ్రరూపందాల్చినదని, క్రరకత్తులతో మా అమాయక నిమ్నజాతుల వారిని సవర్ణులు కొందరు గాయపరచారని- నాకు ఇటీవలవచ్చినరిపోర్టువల్లతెలియుచున్నది.

"కొవ్వూరి పీడిత ప్రజల కష్టాల్ని ప్రపంచానికందించిన మీ"ప్రజాశక్తి"కి నేనెంతయో కృతజ్ఞుడి. జాతీయ పత్రికలని చెప్పుకొనే పత్రికలు మా వార్తలను ప్రకటించవు. అరవా ప్రకటించినా, ఉన్నవి లేనట్లు-లేనివిఉన్నట్లు ప్రకటిస్తున్నాయి.

"మా నిమ్నజాతుల వారు రాజకీయ పరిజ్ఞానం సంపాదించు కొంటున్నారు. ఏశక్తి అడ్డువచ్చినా, దానిని ఢీకొని ఓడిస్తాం. మా కోర్కెల నీడేర్చుకొనుట ద్వారా స్వరాజ్య సముపార్జనకు దారితీసిన వారమగుదుము. కావున మా ఉద్యమానికి మీసహాయ సానుభూతు లిస్తారని నమ్ముచున్నాము."

తంజావూరు జైలు రిపోర్టుపై ఖాసా సుబ్బారావుగారి ప్రకటన

సుప్రసిద్ధ పత్రికా సంపాదకులు (ఇండియన్ ఎక్స్‌ప్రెస్), కాంగ్రెసువాది అయిన శ్రీ ఖాసా సుబ్బారావుగారు యీ క్రింది ప్రకటన చేస్తున్నారు:

"కంభం వాస్తవ్యులు సి. బాలిరెడ్డిగారు ప్రచురించిన "కమ్యూనిస్టుల కార్యకలాపాల గురించి రిపోర్టు" అనే కరపత్రం నాకు చేరింది. తంజావూరు స్పెషల్ జైలులో 1943 లో యీ రిపోర్టును సేకరించిన కమిటీ సభ్యుల్లో నేనొకణ్ని కావడంవల్ల,ఆకరపత్రాన్ని ఇప్పుడు ప్రచురించడానికి కమిటీ అధికారం యివ్వలేదని నేను చెప్పుచున్నాను. నేను నిర్బంధంనుండి విడుదల అయిన దగ్గరనుండీ యీ విషయాన్ని వెల్లడించడానికి ఆతృతగా వున్నాను. ఎందుకంటేయీరిపోర్టును సేకరించడానికి మేమవలంబించినపద్ధతి న్యాయసమ్మతమైనదికాదని నాకు తరచు అనిపిస్తూ ఉండడంచేత. అప్పుడు తంజావూరు జైలులో కమ్యూనిస్టులమీద నేరారోపణ చేసేవారందరి ఆరోపణలను సేకరించడం మాత్రమే మేమప్పుడు చేసేం. ఇప్పుడీ విషయంలో నాకు అవకాశం వుంటే, రిపోర్టును సేకరించడానికి యింతకన్నా సక్రమమైనపద్ధతి అవలంబిస్తాను. లేకపోతే యీ విచారణ పద్ధతి నుండి తప్పుకోవడమైనా చేస్తాను. రిపోర్టు సేకరించడంలో అవలంబించిన తప్పుడు పద్ధతినిగాని, ఆరిపోర్టుకుగాని నాకు బాధ్యతలేదని నేను తప్పించుకొనడంలేదు. ఆ బాధ్యత చాలా పెద్దదిగాబట్టే నేను విచారిస్తున్నాను.

"కమ్యూనిస్టులు "బ్రిటిషు సామ్రాజ్యవాదుల పోషకత్వంలోవున్న విద్రోహులు" అని కమ్యూనిస్టులను దూషిస్తూవున్న కరపత్రంలోని భాగం కమిటీ రిపోర్టులో లేదు.

700 సింధియా కార్మికుల తొలగించే ప్రయత్నం

ఈనెల 18 వ తేదీని సింధియా యజమానులు 700 మంది కార్మికులను 15 రోజులలో పనినుంచి తీసివేస్తామని నోటీసు యిచ్చారు. అక్కడ పనిచేసే 3,000 మంది కార్మికులను యీ అక్రమ నోటీసు కలవరపరచింది. యిష్టము వచ్చినంతకాలం తమ లాభాలకోసం పనిచేయించుకొని, నేడు 700 మందికి పని లేకుండా చేస్తున్నారు. కార్మికులకు వేరుమార్గములేక ది 19-9-45 నుంచి 2000 మంది షిప్‌యార్డులో శాంతియుతంగా సత్యాగ్రహం చేస్తున్నారు.

మన దేశం అభివృద్ధి యగుటకు ఎక్కువ పరిశ్రమలు కావాలని కోరుతున్నాం. పాశ్చాత్య పెట్టుబడిదారుల చేతుల్లో యీ పరిశ్రమలుండకూడ దంటున్నాము మన పరిశ్రమదారులు జాతీయభావాలు కలిగి, దేశాభ్యుదయాన్ని కోరుతారని ఆశిస్తున్నాము. అంతే కాకుండా, పరిశ్రమలకు ఆధారభూతులైన కార్మికుల జీవిత హక్కులను కాపాడాలంటున్నాము కాని విశాఖపట్నములోని సింధియా ఓడల కార్ఖానా (షిప్‌యార్డు) గుజరాతీ పెట్టుబడిదారుల పైకి జాతీయ భావాన్ని ప్రకటిస్తూ, 700 మంది కార్మికుల్ని పనిలో నుంచితొలగించి,వారిపొట్టకొడుతున్నారు.వారి కుటుంబాలకు తిండి లేకుండా చేస్తున్నారు. అసలు షిప్‌యార్డులో పనిచేసే 2000 మంది కార్మికుల పరిస్థితులేదుర్భరంగా ఉంటూంటే, పనివారలపై యీ విధంగా గొడ్డలిపెట్టు పెట్టి దురంతం సాగించారు. ఇంక షిప్‌యార్డులో పనిచేసే ఏ కార్మికునికి కూడా పని నిలకడ లేదు. నిరర్థకులుగా, రోడ్డుమీదకు ఎప్పుడు త్రోసివేయబడతారో తెలియదు. మన దేశానికి ఎక్కువ ఓడలు నిర్మించి, వర్తకము అభివృద్ధి చేయవలసినయీరోజుల్లో పెట్టుబడిదారులు కార్మికుల్ని అక్రమంగాతొలగించడం వల్ల పరిశ్రమలను ఏవిధంగా కాపాడుతారు?

వైజాగ్ షిప్‌యార్డు భారత దేశంలో మొదటి ఓడల నిర్మాణపు కార్ఖానా. దాని ప్రారంభోత్సవానికి గుజరాతీ పెట్టుబడిదారులు కాంగ్రెసు నాయకుడగు రాజేంద్రబాబును ఆహ్వానించారు. ఈ పరిశ్రమ ఉన్న ప్రదేశానికి "గాంధీగ్రాం" అని నామకరణ మిచ్చారు. 1941 లో షిప్‌యార్డు పని మొదలెట్టింది యుద్ధం మూలంగా కొంత పని తగ్గినప్పటికి, యుద్ధ అవసరాలకు యీ పరిశ్రమ చాల తోడ్పడింది. దేశరక్షణకు యిక్కడ రెండు మైన్ స్వీపరులు, ఒక దానిపై లేలే డాల్, ఒక పాంటూన్ - చాల పెద్ద ఓడలు (బార్జెస్) తయారు అయాయి. ఆదివారం కూడ సెలవు తీసుకోకుండా పనులు సాగించారు. వైజాగ్ జపాను బాంబులకు గురియైనప్పటికి, కార్మికులు తమ స్థానాలు విడువకుండా పరిశ్రమను కాపాడారు పనులు సాగించారు. జపాను ఫాసిస్టు ఓటమికి తాము కట్టిన పంటిపలు, పడవలు, డాల్, మైన్ స్వీపరులు ఎంతో ఉపయోగపడ్డాయి. దేశానికి యింత సేవ చేసినప్పటికి పెట్టుబడిదారుల చేతుల్లో 700 మంది కార్మికులకు తిండి లేకుండా పోయింది! ఈ విధంగా, పెట్టుబడిదారుల జాతీయ భావములను వెల్లడి చేసుకోడం గాంధీగారి పేరును కళంకపర్చడము గాదా? ఇంతటితో ఆగలేదు. ఇతర రాష్ట్రాలనుండి పనివారలను పిలిపించి, ఎక్కువ జీతాలు యిచ్చి, కార్మికులలో విభేదాలుపెట్టి కార్మికులను అణచ ప్రయత్నిస్తున్నారు.

షిప్పుయార్డులో యిప్పుడు ఎక్కువపనులు కావలసిన రోజుల్లో పెట్టుబడిదారులు యీ ధోరణి నవలంబిస్తున్నారు. సెంట్రలుగవర్నమెంటు సెప్టెంబరు 22 వ తేదీని ఓడలు నిర్మించే సలహా సంఘాన్ని విశాఖపట్నము పంపుతూంది. ఈ సలహా దారులు పరిశ్రమలోని పరిస్థితులను బాగుచేయుటకు, ఎక్కువ పెద్ద పడవలు నిర్మించే అవకాశాలు కలుగ చేయుటకు వస్తున్నారు. యుద్ధము అంతమైంది కాబట్టి ఇంక స్టీలు వగైరా సామగ్రి సప్లయి సరిగ్గావుంటే, ఈకార్ఖానాలో ఎనిమిది స్లిప్పువెలుపనిచేస్తే సంవత్సరానికి 16 ఓడలు తయారుకావచ్చు. ఒక్కొక్కదాని బరువు 12,000 టన్నులుంటుంది. మామూలు పరిస్థితుల్లో సరుకులు మోసే 8,000 టన్నులుగల వాటిగు పెద్ద ఓడలు సంవత్సరానికి తయారవుతాయి. ఇన్ని అవకాశములున్నప్పుడు పెట్టుబడిదారులు పనివారలను తొలగించారంటే, వేరే కారణాలున్నాయి. ప్రస్తుత పరిశ్రమ పరిస్థితిని అవగాహన చేసుకొనుటకు ప్రభుత్వ సలహాదారులు వచ్చేటప్పుడు యజమాను లవలంబించే యీ సంకుచిత ధోరణికి కారణాలుండకపోవు.

యజమానుల ధోరణి కార్మికులను నమ్మేకు రెచ్చగొట్టి పరిస్థితులు పకక్రమంగా లేవని చూపుతోంది. పెట్టుబడిదారులు తమ స్వంత పద్ధతుల్లో పనులుసాగిస్తూ లాభాలుగుంజుకొంటు స్వేచ్ఛావ్యాపారంసాగించాలనిపన్నుగడవేస్తారు. కార్మికులను వమ్మేకు రెచ్చగొట్టి కార్మికుల ఐకమత్యాన్ని నాశనముచేసి, పోటీగా దొంగకూలీలను వినియోగించి, కార్మికుల హక్కులను భంగపరుస్తూ తమ లాభాలను పెంచుకోడానికి ఎత్తుగడఇది. యజమానులు యీవిధంగా కార్మికులను లొంగదీయలేరు. నేడు షిప్పుయార్డు యజమానులు రెండు పిట్టలను ఒక్కరాతితో కొట్టాలని ప్రయత్నిస్తున్నారు. ప్రభుత్వ సలహాదారులకు షిప్పుయార్డు పరిస్థితులు సరిగ్గా లేవనిచూపాలి; కార్మికుల హక్కులు భగ్నముచేయాలి.

ఇది దేశానికే అరిష్టదాయకము. ముఖ్యంగా ఆంధ్రదేశానికి. ఆంధ్రకార్మికులకు పెద్దదెబ్బ. ఆంధ్రలోని కార్మికసంఘాలన్నీ సోదర సింధియా కార్మికులకు తోడుగా నిలచి వారి హక్కులకొరకై ఆందోళన జరపాలి. 700 మంది కార్మికుల పనులు కాయపరుస్తూ,2000 సింధియా కార్మికుల హక్కుల మెమోరాండము అమలుజరపాలి. కంపెనీ యూనియన్‌ను రద్దుపరుస్తూ, యజమానుల విచ్ఛిన్నయత్నాలను భగ్నపరచి నిపలైన సింధియా కార్మికసంఘాన్ని లేబరు అధికారులు గుర్తించాలి: తక్షణమే అడ్జూడికేటర్ని నియమించి కార్మికులహక్కుల్ని నిలబెట్టాలి.

— సి. వి. కె. రావు

దొంగమార్కెట్లు

తెనాలి టవున్‌లో 70 వరకు సోడా మిషన్‌లు వున్నాయి. వీరంతా చాలా బీదవారు. దినమంతా కష్టపడి జీవనం సాగిందారి. యుద్ధం ప్రారంభమయ్యాక, వీరు ఎన్నో కష్టాల్ని ఎదుర్కొనవలసి వచ్చింది. ఈ స్థితిలో టవున్‌లోగల సోడామిషన్ వారలంతా 7-8-45 న తాలూకా యువజనసంఘ ఆఫీసులోసమావేశమై సోడామిషను యజమానులసంఘాన్ని ఎన్నుకున్నారు.

కంట్రోలురేటుకు సోడాబుడ్లు కాకిరెవ-రబ్బరురింగులు, సోడా గ్యాస్ సిలెండర్లు కూడా సంపాదించాలని నిర్ణయాలు తీసుకున్నారు.

28.8.45 వ సంఘ సభ్యుడు శిద్ధాబత్తుని శ్రీరాములుగారు డక్కన్ షుగర్ అండ్ అబ్కారీ కంపెనీవారి గ్యాస్ ఏజంటు అయిన షేక్ జమాల్ అహమ్మద్‌గారి వద్దకు గ్యాస్ సిలెండరు కొరకు వెళ్ళారు. కంట్రోలురేటు రు. 10-14-0 వుంటే రు. 16 లు తక్కువకు ఇవ్వనన్నారు. ఈ ఏజంటుగారే ముందు వేసవికాలంలో ఒక్కొక్క గ్యాస్ సిలెండరు రు 40 ల వరకు అమ్మివున్నారు. శ్రీరాములుగారు రు.16 లకు సిలెండరు కొని బయటకు రాగానే, టవున్ సేల్సు టాక్సు ఆఫీసరు ఎంతకు కొన్నదీ విచారించి, ఆయననుండి స్టేట్‌మెంటు తీసుకున్నారు. తరువాత గ్యాస్ ఏజెంటునుండి స్టేట్‌మెంట్ తీసుకొన్నారు. ఈ పై సంఘటనను గూర్చి సోడా యజమానుల సంఘంవారు డక్కన్ షుగర్ అండ్ అబ్కారీ కంపెనీకి కూడా తెలియచేశారు. తమను యిలా దొంగవ్యాపారంతో దోచుకొన్న గ్యాస్ ఏజంటును తీవ్రంగా శిక్షించాలని కోరారు.

★

14-8-45 వ తేదీన తెనాలి రైల్వేస్టేషన్‌కు 3 టన్నులు యాంగిలర్సు - చువ్వలు - బద్దెలు. ఇనుపసామాన్లు దిగుమతిఅయ్యాయి. పై మొత్తం సరకు, టవున్‌లోవున్న ఒక చర్చి కాంపౌండులో విల్వచేయబడినది. పై సరుకంతా చలికొండ నరసింహారావు అనే కాపీవనిమేస్త్రీ డెలివరి తీసుకొన్నట్లు తెలియుచున్నది. ఈ విషయం ఎ. పి. టి. ఓ. కు గిట్టు చేసినమీదట, చలికొండల నరసింహారావుకు సమను జారీచేయగా, ఆయన వూళ్లో లేనట్లు తెలిసినది.

ఈ స్థితిలో నిల్వచేసిన సరుకు మాయమవకుండా వాలంటీర్లు కావలాకాస్తున్నారు. 11—8—45 తేదీ తెల్లవారుజామున 4 గంటలకు పై యినుములో కొంత రెండు బండ్లపైనవేసి - ఎవరో కొందరు తోలుకొని వెళ్ళుచుండగా వలంటీర్లు బండ్లను వెంబడించారు. ఒకబండిసరకు అద్దేపల్లి బ్రహ్మయ్యగారి కార్ఖానాలోను, మరోబండి కాళ్ళమూరి నాగయ్యగారి యింటివద్ద దించబడినవి.

ఈ విషయం వాలంటీర్లువెంటనే ఏ టి.ఓ. గారికి తెలియపరచగా - వారు వెళ్ళి నాగయ్యగారిని, బ్రహ్మయ్యగారిని ఎవరివద్దకొన్నారో స్టేటుమెంటు యివ్వవలసినదిగా అడిగారు. దానిపై బ్రహ్మయ్యగారు పొత్తూరి రాఘవయ్య అనే వర్తకునివద్ద కొన్నట్లు — తాను కొనేటప్పుడు చూచిన సాక్షులున్నట్లు స్టేటుమెంటు యిచ్చారు.

పొత్తూరి రాఘవయ్యగారు తెనాలి టవున్‌లో ఒక రైస్మిల్లు ఐరన్ డీలరు. వీరు ఇతరుల తిగమేకులు షాపుకు అద్దెపెట్టుకొని లేవని చెప్పారు. రిపోర్టు చేయగా, షాపు, గోడౌన్పుసోదాచేశారు. విల్వపట్టుకొని, ప్రాసిక్యూషన్ చేయబడ్డానికి సిద్ధంగావున్న సమయం, చలికొండ నరసింహారావుతుంది స్టేటుమెంటు తీసుకోబడింది.

★

రేపల్లెతాలూకా రాజవోలులో 16-9-45న కొమ్మూరి సుబ్బారావు అనే బట్టల వర్తకుడుగజం 14 రు. 0—9—0 ధర గల బట్టను రు. 1-3-0కు ఒక రైతుకు అమ్మగా స్థానిక కమ్యూనిస్టులు వెళ్ళి, ఎక్కువ ధరకు అమ్ముట న్యాయముగాదని, మిగతాడబ్బు వాపసుచేయమని వర్తకుని కోరిరి. వర్తకుడు నిరాకరించెను. అనుమయమున అచటనే ఉన్న ఇద్దరు చెరుకుపల్లి పోలీసులు కొట్టుకు వెళగా, సీలింగ్‌రేటు చించివేయబడిన గుడ్డ కొంత దొరికింది.

దానిమీదట 19 వ తేదీని ఉదయం చెరుకుపల్లి సబ్ ఇన్‌స్పెక్టరు వచ్చి విచారించగా, వర్తకుడు పరారీ అయెను. సబ్ ఇన్‌స్పెక్టరు అదే కొట్టులో కొంత చిల్లరసరుకూడా పట్టుకొని, లెక్కలపుస్తకాలుతీసుకొనివెళ్ళిరి.

★

రేపల్లెటౌన్ వర్తకులందరిలోను ధనికవ్యాపారి తరవర్తి రామమోహనరావు. 5-5-45 తేదీన సిద్ధాబత్తుని దుర్గయ్యగారను వ్యక్తిరామమోహన్‌రావుయొక్క "రాధాకృష్ణ ఐరన్ కంపెనీకి" అంగుళంన్నర తిగమేకుల కొరకు వెళ్ళగా, మణుగు 1 కి రు 22-0-0 చొప్పున ఇచ్చెదనని చెప్పాడు. కంట్రోలు రేటు మ 1 కి రు. 10-10-0 మాత్రమే. దుర్గయ్యగారు తప్పనిసరియై 6 వీశల తిగమేకులు తీసుకొని రు 16-8-0 చెల్లించి, బిల్లు యివ్వమని అడుగగా మేనేజరు నిరాకరించారు. దుర్గయ్యగారు అసిస్టెంటు కమర్షియల్ టాక్సు ఆఫీసరును తీసుకొచ్చారు. అసిస్టెంట్ కమర్షియల్‌టాక్సు ఆఫీసరు కేసు వివరాలు సేకరించి, దుర్గయ్యగారి వద్దను రామమోహన్‌రావువద్దను, ఐరన్ కంపెనీ మేనేజరువద్దను స్టేటుమెంట్సు తీసుకొన్నారు. స్టాకురిజిస్టరులో అంగుళంన్నర తిగమేకుల స్టాకుగురించి ఏమీలేదు. కాని కొట్లో దుర్గయ్యగారు తీసుకున్న 6 వీశలుకాక, ఇంకా అర్థమణుగుకు పైగా స్టాకువున్నది. మరియు సాయంత్రం 6 గంటలవరకు ఎంక్వయిరీ సాగించి, చివరకు క్యాష్ చెకప్ చేశారు. రు. 15 క్యాష్ఎక్కువ వున్నది. మధ్యవర్తుల స్టేటుమెంట్సులో ఏవరాలన్నీ నమోదు చేయబడ్డాయి. 9-5-45 వ జిల్లా కమర్షియల్ టాక్సు ఆఫీసరువచ్చి, సాక్షులవద్ద స్టేట్‌మెంట్సు తీసుకొన్నారు. యిది జరిగి యిప్పటికి 5 మాసాలైంది. కాని యింతవరకు రామమోహనరావుపై ఎట్టిచర్యా తీసుకోబడలేదు సరికదా, కేసు విచారణకు కూడా రాలేదు. వుద్యోగులందరు మోహనరావు చేతిలోనివారే అని ప్రజలు అనుకుంటున్నారు.

అమావాశ్యకు కారుమబ్బులు తోడైతే-

(3 వ పేజీ తరువాయి) యొక్క అహింసాయుత మార్గాన్ని విస్మరించి, ఇతర పద్ధతుల నవలంబించినందుకు వర్కింగుకమిటీ సంతాపాన్ని తెలిపింది.

ఇక 1942 ఆగస్టు 8 తరువాతజరిగిన ఘటనల్ని కాంగ్రెసు నాయకత్వం ఏవిధంగా చిత్రించిందో చూద్దాం. ఉద్రేకపూరితులైన ప్రజలు, తమంతటతాము విజృంభించిచేసిన చర్యలుగా కాంగ్రెసు నాయకవర్గం ఈ ఘటనల్ని చిత్రించింది. ఇది నిజమే కాని, సగం మాత్రమేనిజం. హటాత్తుగానాయకుల్ని అరెస్టు చేయడంతో ప్రజలు దిగ్భ్రాంతులై పోయారు; ఉద్రిక్తులయారు. బయటనాయకత్వం లేకపోవడంవల్ల తమఆవేశాన్ని, ఎలా తోస్తే అలా వెళ్ళగ్రక్కారు. కొన్ని ప్రదేశాల్లో మొదట కొద్దివారాలవరకు ఇలాజరిగింది. ఆ తరువాత కొంతమంది ఈ ఆవేశాన్నంతటినీ జపాను అనుకూల మార్గాల్లోకి మళ్ళింప జూచారు. స్వాతంత్ర్య పోరాటం పేరుతో, దేశరక్షణ సన్నాహాలను ధ్వంసంచేయుటానికి ప్రజల్ని పురికొల్పజూచారు. అలాంటి వారినిగురించి గాని, వారిపాలసీని, వారి చర్యలను గురించి గాని వర్కింగుకమిటీ తీర్మానాల్లో పల్లెత్తు మాటయినాలేదు. కాంగ్రెసు నాయకత్వం యొక్క రాజకీయ సౌష్ఠవానికి ఏమాత్రం వన్నెతెచ్చే విషయం కాదిది.

నిజం చెప్పాలంటే ఈ తీర్మానం చేసిందేమిటి? ఆగష్టు పోరాటాన్ని గురించి గాంధీజీ చెప్పిందాన్ని వ్యాఖ్యానించింది — అంతే. అయితే, విడుదలై వచ్చిన కొంతమంది ప్రముఖ నాయకులు దీనిని 'కాంగ్రెసు పోరాటం' అని నిర్వచిస్తున్నారు. మరి కొంతమంది ఇది ప్రజలు జరిపిన పోరాటం. ఇందుకు కాంగ్రెసు దేమీ బాధ్యతలేదని అంటున్నారు. ఇంకా కొందరు ధీరత్వంతో బాధ్యత అంతా తమదేనని రొమ్ములు చరుస్తున్నారు. ఈనాయకు లందరూ జైల్లో ఉంటుండగా ఏమన్నారు? ఆగష్టు ఘటనలకు బాధ్యత అంతా సామ్రాజ్యవాద నిరంకుశ ప్రభుత్వానిదే అని గొంతెత్తి చాటారు. అప్పటికి పూర్తి వివరాలు తెలియవు కాబట్టి అంతకన్నా మరేమీ చెప్పమన్నారు. ఇప్పుడు బయటికి వచ్చిందే తడవుగా ఆ ఘటనల్ని పవిత్ర స్వాతంత్ర్య పోరాటంగా ప్రజల ముందు శ్లాఘిస్తున్నారు. జైల్లో ఉన్నప్పుడు ప్రభుత్వంఎదుట ఒకమాట-బయటికి వచ్చిన తరువాత ప్రజలఎదుటమరొకమాట! అక్కడ రాజకీయపు ఎత్తుగడ - ఇక్కడ వాగాడంబరము: పూర్తి నిజం ఎక్కడా లేదు!!

రాజకీయాల్లో ఇలాంటి రెండు నాలుకల తత్వం సత్సంప్రదాయం కాదు. అందులోనూ, బానిసత్వంలో నుంచి ఇంకాబయటపడనిదేశంలో; ప్రజా సామాన్యంలో నూతన విజ్ఞాన వికాసాలు రేకెత్తించవలసిన అవసరం ఎంతో ఉన్న ఈ దశలో, ఇలాంటి తత్వం సత్ఫలితాలను చేకూర్చజాలదు.

ఎన్నికలలో గుడ్డిషోటీ

వర్కింగ్‌కమిటీ తీర్మానాల్లో నిర్మాణాత్మకమైన అంశం ఒక్కటే ఒకటుంది- ఎన్నికలలో పోటీచేయడానికి కాంగ్రెసు నిశ్చయించుకోవడం. "అధికారాన్ని వెంటనే భారతీయుల హస్తగతం చేయాలి." "ప్రజాతీర్పుని ప్రపంచానికి చాటాలి" అనేవినాదాలమీద కాంగ్రెసు ఎన్నికల్లో పాల్గొంటుంది.

ఎన్నికల విషయంలో నిరంకుశ ప్రభుత్వం చేసే తంత్రాలను: పౌరసత్వ హక్కులను అణచివేయడాన్ని, వర్కింగుకమిటీయూస్వార బట్టింది. కాని, బ్రిటిష్‌ప్రభుత్వం తనప్లానును బయట పెట్టలేదు కాబట్టి కాంగ్రెసు తన ప్లానును ఇప్పుడప్పుడే వెల్లడిచేయనని స్పష్టం చేశారు. 'వేవెల్ నాయకుడు - బ్రిటిష్‌వారు తమ వాగ్దానాలు చెల్లిస్తారో లేదో చూద్దాం' అనే భావం కాంగ్రెసు నాయకవర్గంలో ఇంకా ప్రబలంగానే ఉంది.

కాని 'వేవెల్ నాయకుని'పై ఈవిశ్వాసానికిప్పుడు గట్టిదెబ్బ తగిలింది. కాంగ్రెసు నాయకవర్గం తమ వైఖరినిప్పుడు మార్చుకుంటామని బెదరిస్తున్నారు. కాంగ్రెసునాయకవర్గం నేటివరకు ఎన్ని తిరుగుళ్ళు తిరిగిందో చూద్దాం; అప్పుడుగాని, భవిష్యత్తును గురించి ఈ నాయకవర్గం ఎలాంటి ఊహలు ఊహిస్తూందో స్పష్టంకాదు.

'పోరాటం ప్రారంభిస్తాము సుమా' అని 1942 ఆగస్టులో బెదరించారు. ఫలితం శూన్యం.

ఇది పోరాటాలకు సమయం కాదంటూ ఆందోళనని మార్చుకొని, కాంగ్రెసునాయకవర్గం సిమ్లాసమావేశంలో పాల్గొంది; ప్రభుత్వానికి హృదయ పూర్వక సానుభూతిని ప్రకటించింది. ఇందువల్ల కూడా ప్రయోజనం ఏమీ కలుగలేదు.

ఇప్పుడు పూనాలో కొత్తపంథా. నిజానికిది పైరెండు వైఖరులను కొనసాగింపజేస్తూంది. "సాధ్యమయితే రాయబారాలద్వారా పరిష్కారమూ; అవసరమయితే ప్రత్యక్షపోరాటమూ - ఇదే కాంగ్రెసుయొక్క మూలసూత్ర"మనే ప్రకటనే ఈవిషయాన్ని స్పష్టంచేస్తూంది.

సిమ్లాలో కాంగ్రెసు నాయకులన్న మాటలకు, చేసిన చేష్టలకు కాంగ్రెసు వాదుల్లో చాల అసంతృప్తి కలిగిందన్న సంగతి అందరికీ తెలిసిందే. కాంగ్రెసు నాయకవర్గం చూపిన 'హృదయ పూర్వక సహకారదృష్టి' పైప్రాయికి, అద్వయిజర్లకూ సహితం ఎంతో ఆశ్చర్యం కలిగించిందన్న సంగతి కూడా అందరికీ తెలిసిన విషయమే.

ఇప్పుడు పూనాలో వర్కింగు కమిటీ చేసిన కొత్త ప్రకటన పైప్రాయి వేవెల్‌కి ఒక హెచ్చరికగా ఉద్దేశింపబడింది. "తాము తీసిన దెబ్బలవల్ల కాంగ్రెసుకో పోరాటదీక్ష అడుగంటిందని మీ ఉద్యోగులు అనుకుంటున్నట్టుంది. వారి మాటలుగాని విన్నట్టయితే మీరు పొరపాటు చేసినవారవుతారు సుమా!" అని ఈ ప్రకటన వేవెలుని హెచ్చరింపజూచింది. కాంగ్రెసు ఊహలు సిమ్లాలో ఫలించలేదు. రాష్ట్రాల్లో మంత్రి పదవుల్లోకి కాంగ్రెసు వారిని తప్పక పిలుస్తారని నాయకవర్గం ఆశించింది. కాని గవర్నర్లు అలా చేయక, శాసన సభలను రద్దు చేయడంతో కాంగ్రెసు మరోసారి మోసగించబడింది. దీని సంతటినీ కాంగ్రెసు నాయకవర్గం ఏవిధంగా అర్థం చేసుకొంది? లీగు మొండితనాన్ని సాకుచూపి బ్రిటిష్ ప్రభుత్వం తన మామూలు విధానాన్ని కొనసాగిస్తున్నట్టుగానే దీని సంతటినీ తీసుకున్నారు. అందువల్లనే పూనా ప్రకటనలో ఆ "మూల సూత్రాన్ని" నొక్కి చెప్పారు. "సిమ్లాలో మేము చూపిన సహకార భావాన్ని మీరు అపార్థం చేసుకున్నట్టుంది. ఇదిగో ఎన్నికల్లో పాల్గొంటున్నాం - బ్రహ్మాండమైన మెజారిటీతో వస్తాం! అప్పుడు కూడా లీగును సాకుగా చూపి రాజీకి రాకపోయారా, ఇక ప్రత్యక్ష పోరాటం తప్పద"ని ప్రభుత్వాన్ని బెదరించడమే దీని ఉద్దేశం.

దీనినింట్టి ఎన్నికల అనంతరం నాయకవర్గపు ఎత్తుగడ ఎలా ఉంటుంది అంటే:

లీగు మెడలు విరుస్తారా, లేక కాంగ్రెసు పోరాటాన్ని ఎదుర్కొంటారా? అని ప్రభుత్వంపై ఒత్తిడితెచ్చి తాత్కాలికంగా ఏదో ఒక పరిష్కారం కుదుర్చుకొని, ఆపైని తన బలంతో శాశ్వత పరిష్కారానికి దారితీయడం.

అయితే, ఇలాంటిదిన్యాయమైన, ఆచరణ యోగ్యమైన పరిష్కారం కాగలదా? అన్న ప్రశ్న వస్తుంది. "మన ప్రధాన రాజకీయ సంస్థ రెండవ ప్రధాన రాజకీయసంస్థతో ఒడంబడిక కుదుర్చుకోలేక, దాని మెడలు విరచమని పరాయి నిరంకుశ ప్రభుత్వాన్ని కోరుతూందే! హతవిధీ, దేశం ఎలాంటి దుర్గతికి వచ్చింది!" అనిపించక తప్పదు. ప్రభుత్వం కాంగ్రెసు నాయకత్వం కోర్కెనే ఎందుకు నెరవేర్చాలి? అలాంటి దిదివరకెన్నడూ జరగలేదు. సిమ్లాలో అలాంటి ఆశలు ఫలించలేదు. ఇకముందుకూడా ఫలించబోవు.

ఏం - ప్రభుత్వం కాంగ్రెసు బెదరింపునే ఎందుకు వినాలి? లీగు కూడా ప్రత్యక్ష పోరాటానికి పూనుకుంటావని హెచ్చరిక చేసిందికదా! దానిని ప్రభుత్వం ఎందుకు నిర్లక్ష్యంచేయాలి? కాంగ్రెసు వెనుకనే ప్రజలున్నారా? లీగువెనుక లేరా? రెండింటికి అండ ప్రజాబలమే కదా!

కాబట్టి, ఆగస్టుపంథా నిష్ప్రయోజనమైంది.సిమ్లావైఖరికూడ విఫలమయింది. ఆరెండింటి కలయిక ఫలిస్తుందని కలలు కంటున్నారు!అమావాశ్యకు కారుమబ్బులు తోడయితే, వెన్నెల వస్తుందా!

లీగుతో రాజీ అక్కరలేదు

ఒక విషయం నిస్సందేహం. జాతీయంగాను, అంతర్జాతీయంగాను, తాము వేసుకున్న అంచనాలన్నీ తలక్రిందులై నప్పటికి, కాంగ్రెసు నాయకత్వం ఒక్కపాఠంకూడా నేర్చుకోలేదు. ఈనాడు స్వాతంత్ర్యాన్నికోరే ప్రతిదేశమూ జాతీయైక్యతద్వారానే ముందుకు పోగలుగుతుందన్న సత్యం కళ్ళయెదుట కనబడుతూన్నా, కాంగ్రెసు నాయకత్వం గుర్తించడంలేదు. తమని ప్రప్రధాన రాజకీయ సంస్థ - జాతీయైక్యతను నిర్మించవలసిన బాధ్యత ప్రధానంగా తమపైనుంది - ఆ బాధ్యతను నెరవేర్చకపోతే, స్వాతంత్ర్యం దుర్లభమవుతుంది, పరస్పర ద్వేషాలు విభేదాలు పెచ్చుపెరిగిపోతాయి - అపైని మన జాతీయవాంఛలు నెరవేరడానికి బదులు, వరాలు ప్రభుత్వపు కోర్కెలు పరిష్కృతమవుతున్న విషయాన్ని ఈ నాయకవర్గం ఇంకా గుర్తించలేదు.

అంతేకాదు. లీగుతో ఒడంబడిక కోసం క్రొత్త ప్రయత్నాలు చేయడానికి బదులు కాంగ్రెసు నాయకవర్గం ముస్లిం జాతుల్ని తిరస్కరించి, హిందువుల సంకుచిత తత్వానికి దోహదమిస్తూంది.

కాబట్టి, స్వయం నిర్ణయాధికారాన్ని గురించి ఇప్పుడు చేసిన తీర్మానం ఒక పెద్దతప్పటడుగు.

గాంధీ - రాజాజీ ప్రణాళిక స్వయం నిర్ణయాధికారాన్ని అంగీకరించింది. దాని నాచరణలో పెట్టడానికి ఒక కార్యక్రమాన్ని కూడా సూచించింది. కాని తిన్నా ఈ ప్రణాళికను అంగీకరించలేదు. ఆరోజుల్లో నిర్బంధంలో ఉన్న వర్కింగుకమిటీ నాయకులు కూడా ఈ ప్రణాళికను సమ్మతించలేదన్నది అందరికి తెలిసిన రహస్యమే. లీగును సంతృప్తి పరచడానికి ఆప్రణాళికచాలా దూరం పోయిందని వర్కింగుకమిటీ నాయకుల్లోని హిందువులు అనేవారు; ఇది లీగును బలపరుస్తుందని ముస్లింలు వ్యతిరేకించారు.

సిమ్లా సమావేశం భగ్నమయిన తరువాత శ్రీ నగర్ (కాశ్మీర్)నుంచి మౌలానా ఆజాద్ తన ప్రకటన చేశాడు. స్వయంనిర్ణయాధికారం విషయంలో గాంధీజీ ఎంతదూరం వెళ్లారో, అంతదూరమూ వెళ్లింది ఈప్రకటన. కాని, లీగుతో ఒడంబడిక కుదుర్చుకోవాలనే సత్సంకల్పంతో జరుగలేదది, లీగుపై ధ్వజమెత్తడానికి, జాతీయ ముస్లింలకు సమర వినాదంగా ఉపయోగపడడమే ఆప్రకటన ఉద్దేశం.

కాంగ్రెసు యంత్రాన్ని నడుపుతూన్న తలవరులు సర్దార్ పటేల్ ఆజాద్‌ని కూడా తలదన్ని, ఇప్పుడొక కొత్త తీర్మానాన్ని తెచ్చారు. వెనకటి జగత్‌నారాయణలాల్ తీర్మానానికి, ఆగష్టు తీర్మానానికి బిడ్డలాంటిది కొత్త తీర్మానం. అఖండ హిందూస్థాన్ సూత్రాన్ని ప్రాతిపదికగా గలిగిన రాజ్యాంగ నిర్మాణమే కాంగ్రెసుయొక్క ఆశయమని (జగత్‌నారాయణలాల్ తీర్మానసారం) ఈతీర్మానం స్పష్టంచేస్తూంది. కాని, ఈ ఆశయాన్ని బలవంతముగా ఆచరణలో పెట్టడం కాంగ్రెసు ఉద్దేశంకాదని (ఆగష్టు తీర్మానంలోని అంశం) కూడావెల్లడి చేస్తూంది.

లీగ్‌ను ప్రతిఘటించడానికి....

భారత రాజకీయ పరిస్థితులనుబట్టి చూచినట్లయితే, దీని భావమేమిటి? లీగును ప్రతిఘటించడంలో, అంతర్యుద్ధమినహా ఎంత దూరమైనా వెళ్ళడానికి కాంగ్రెసు నాయకవర్గం నిశ్చయించుకుందన్నమాట.

ఇలాంటి కొత్త దృక్పథాన్నవలంబించడానికి, గాంధీజీ అంగీకరించినదాన్ని కూడా తృణీకరించడానికి, కారణం ఏమిటి? రేపు జరుగబోయే ఎన్నికలే! 'స్వయం నిర్ణయాధికారం ఇచ్చేస్తాము, వచ్చి మాకు తోడ్పడండి' అని బుజాయించినంత మాత్రంచేత లీగును ఓడించలేమని కాంగ్రెసుకో అందరికీ తెలును. కరడుగట్టిన లీగువ్యతిరేకముస్లింలూ, వాస్తవికపరిస్థితులనుమరచిపోయి సిద్ధాంతాలు వలిపించే నెహ్రూవంటి అతివాదులూ మాత్రం ఈవిషయాన్ని గుర్తించడంలేదు. కాంగ్రెసులో అఖండ హిందూస్థాన్ తత్వం చాల ప్రబలంగా ఉంది. ఆయా పరిస్థితులకు తగిన రూపంలో అది వెల్లడవుతూ ఉంటుంది.

ఈ ఎన్నికల సందర్భంలో, కాంగ్రెసు నాయకవర్గంయొక్క (మిగతా 12 వ పేజీలో)

ఓటర్ల జాబితాకు గడువు 4 రోజులే!

ఆంధ్రరాష్ట్ర రైతుసంఘ ప్రధాన కార్యదర్శి వంగూరి ప్రకాశరావుగారు ఈ క్రింది విజ్ఞప్తి గావిస్తున్నారు:—

మన రాష్ట్రశాసన సభల ఓటర్లలిస్టులను సవరించుటకై మద్రాసు ప్రభుత్వం నిశ్చయించింది. అందులకై కొన్ని గడువులను కూడా నిర్ణయించింది.

ఓటర్లలిస్టును సవరించమని ఏటక్కరైనను గవర్నరుకు రిజిష్ట్రేషన్ ఆఫీసరుద్వారా, అనగా డిస్ట్రిక్ట్ కలెక్టరుద్వారా, పిటీషన్ పెట్టుటకు గడువు— 30-9-45

(చదువుకున్నవారి విషయంలో మాత్రం గడువు. 15-10-45)

లిస్టును సవరించమని గవర్నరు ఉత్తర్వు జారీచేసిన పిమ్మట, తనను ఓటరుగా చేర్చుకొమ్మని రిజిష్ట్రేషన్ ఆఫీసరుకు దరఖాస్తు పెట్టుటకు గడువు— 15-10-45

సవరించబడిన చిత్తులిస్టు ప్రకటింప బడు తేదీ— 21-11-45

ఈచిత్తు లిస్టుకు సవరణలు తెల్పుటకు ఆఖరు గడువు— 4-12-45

ఫాపు లిస్టులను ప్రకటించుతేదీ 4-1-46

ఈ విధంగా లిస్టులను సవరించుటకు గడువు చాలా అవ్యవధిగా నిర్ణయించబడింది. అనేక మందికి లిస్టులను సవరించమని ఎవరికి ఎట్లా దరఖాస్తు పంపాలో తెలియదు. రిజిష్ట్రేషన్ ఆఫీసరువద్ద దరఖాస్తుఫారాలు దొరకుటలేదు. 1941 ఓటర్లజాబితాలు కూడా దొరకుటలేదు. కాబట్టి ప్రభుత్వం ఈ 15-10-45 గానిర్ణయించిన గడువును కనీసం 30-10-45 వరకూ పొడిగించవలసినదిగా మనం కోరాలి.

కాని ప్రభుత్వం గడువును పెంచకపోయినా రైతు, వ్యవసాయ కూలీసంఘ వర్కర్లందరూ తమ సర్వశక్తులనూ కేంద్రీకరించి ఓటర్లను చేర్పించుటకై ప్రయత్నించాలి. 100 కి 13 కన్న ప్రస్తుతం ఎక్కువమందికి ఓటింగు హక్కు లేదు. ఈకొద్దిమందియైనా తమ ఓటు హక్కును వినియోగించుకొని, తమ భవిష్యత్తును నిర్ణయించుటలో తమ పాత్రను సరిగా నిర్వహించునట్లు చూడాలి. ఆవిధంగా ప్రజల ప్రజాస్వామిక చైతన్యాన్ని వృద్ధి పొందించాలి. ఇందులకై సంఘ వర్కర్లందరూ తీవ్రంగా కృషిచేయ గోర్తాను.

ఓటర్లను చేర్పించుటలో చాలా అవకతవకలు, అక్రమాలు జరుగగలవు కాబట్టి ఈ క్రింది విషయాలను జాగ్రత్తగా గుర్తించ గోర్తాను.

వోటర్ల లిస్టులు తాలూకా ఆఫీసులలో దొరుకగలవు.

(1) ఆ లెక్కలలో లేనివారు అనేక వేలమంది ఇటీవల అర్హత సంపాదించి వుంటారు. వారిని చేర్పించుటకై ప్రయత్నించండి. చదువురాక, ఆస్తిమొదలైన అర్హతల వల్ల ఓటింగు హక్కు గలవారిని గ్రామోద్యోగులే స్వయంగా చేర్చాలి. అట్లు వారు చేర్చుచున్నదీ, లేనిదీ చూచి అశ్రద్ధగాని, అక్రమాలుగాని చేయుచున్నచో వాటిని నివారించి, వారుసరిగా ఓటర్ల లిస్టును సవరించునట్లు చూడాలి.

(2) చదువు వచ్చినవారు ఓటర్లుగా చేరుటకై కావలసిన దరఖాస్తు ఫారాలు రిజిష్ట్రారు ఆఫీసు, తాలూకా ఆఫీసు, డిప్యూటీ కలెక్టరు ఆఫీసులలో దొరుకుతాయి. వాటిని సంఘం తరఫుననే తీసుకొని దరఖాస్తుదారులకు అందించాలి. ఫారాలు ఉచితంగా దొరుకుతాయి. సంఘానికి మొత్తంమీద ఇవ్వకపోతే, గ్రామోద్యోగులే వెళ్ళి తెచ్చునట్లు చూడాలి. లేదా దరఖాస్తు దారులైనా స్వయంగా తెచ్చుకొనునట్లు చేయాలి.

(4) ఒక్కొక్క ప్రాంతంలో ఒక్కొక్క రోజున దరఖాస్తు ఫారాలు తీసుకొనడానికి రిజిష్ట్రేషన్ ఆఫీసరు మకాంచేస్తారు. ఆరోజున అక్కడికి దరఖాస్తుదారు లందరినీ సమిష్టిగా తీసుకువెళ్ళి, ఆఫీసరు సమక్షమున సంతకాలు పెట్టించి ఇవ్వాలి. ఆఫీసరు మకాం చేసే తేదీలను జాగ్రత్తగా గమనించాలి.

(4) దరఖాస్తు ఫారాలు దొరకకపోతే, స్వయంగా సంఘం అచ్చువేయిస్తే అనుమతించునట్లు కోరాలి. అనుమతించినచో వెంటనే తెప్పించి సప్లయిచేయునట్లు చూడాలి.

(5) 21-11-45న చిత్తు జాబితా ప్రకటింపబడగానే, అందులో తప్పులను సవరింపుమనీ, లేదా తన పేరు చేర్పబడలేదు. చేర్పుకోమనీ సవరణలకై దరఖాస్తులు పెట్టించాలి. చిత్తుజాబితాను సంపాదించుకొవాలి. ఈ దరఖాస్తులుకూడా రిజిష్ట్రేషన్ ఆఫీసరుకే పంపాలి.

(6) పెద్ద్యూల్డు జాతులవారికి మామూలు అర్హతలుగాక, 22 అడుగుల పొడవు, 20 అడుగుల వెడల్పుగల చాటిఅకు యిండ్లుగాని 18 అడుగుల పొడవు, అంతే వెడల్పుగల పెంకుటిండ్లు గాని మున్సిపాలిటీలలోను పంచాయితీబోర్డులలోను వుంటే ఓటింగు అర్హత వుటుంది. ఇతరచోట్ల అంతకన్న చిన్న యిండ్లువున్నా ఓటింగు అర్హత వుంటుంది.

ఎవరికి ఓటింగుహక్కు వుటుందో "రైతు సమస్యలు 2 వ భాగం"లోనూ, ది 5-9-45 "ప్రజాశక్తి"లోనూ ప్రచురింపబడింది. వాటిని జాగ్రత్తగా గమనించి, ఓటర్లను చేర్పించుటకు కృషిచేయాలి.

కేవలం ఓటర్లను చేర్పించుటేకాదు; దానిని సద్వినియోగము చేయునట్లుగా కూడా వీరిని ప్రోత్సహించాలి. ఎన్నికలలో అనేకమంది ఓట్లు ఇవ్వకుండా వుంటారు. అది కూడదని, తమ భవిష్యత్తును నిర్ణయించే ఎన్నికలలో ప్రతివారూ పాల్గొనాలని వారికి నచ్చచెప్పాలి.

మామూలుగా స్త్రీలూ, నిమ్నజాతులవారూ, అర్హతలున్నా ఓటర్లుగా తక్కువమంది చేరుతారు. వీరిని ఓటర్లుగా చేర్పించుటలో ఎక్కువ శ్రద్ధను తీసుకోవాలి.

(11 వ పేజీ తరువాయి) అంచనాలు ఇలాగున్నాయి : స్వయంనిర్ణయాధికారాన్ని సూత్రప్రాయంగా అంగీకరిస్తే, జాతీయ ముస్లింలు లీగునుండి ప్రారదోలగల్గేటి మాత్రమేముంది? పైగా ఆలా అంగీకరిస్తే, 'కాంగ్రెసు దేశాన్ని ఛిన్నాభిన్నం చేసేస్తుందో' అని ప్రచారం చేసుకుంటూ లీగ బలాన్ని పెంపొందించుకొనే అవకాశం హిందూమహాసభకు కలుగుతుంది. ఓటర్లలో మనకున్న హిందూమెజారిటీ పోతుంది. కాబట్టి స్వయంనిర్ణయ సూత్రం అంటూ, కోరి తద్దినం తెచ్చుకోవడం దేనికి ? — ఇదీ కాంగ్రెసు నాయకవర్గపు అంచనా. స్వయం నిర్ణయాధికారం వివిధ జాతుల న్యాయమైన హక్కుగా గుర్తించక పోవడంవల్లనే ఇలాంటి తర్జనభర్జన కలుగుతూంది.

స్వయంనిర్ణయ హక్కును గుర్తించకపోవడంవల్ల ఎన్నికల విషయంలో తమకు చాల అన్యాయం జరిగిందని జాతీయ ముస్లింలు అసంతృప్తి చెందుతున్నారు. దీని ఫలితంగా కాంగ్రెసులో విభేదాలు తీవ్రమయాయి. ఈ సమస్యను ఏ. ఐ. సి. సి. ఎదుటికి తేడానికి వర్కింగ్ కమిటీకి ధైర్యం లేకపోయింది. తెచ్చినట్లయితే, కాంగ్రెసు హిందూ, ముస్లిం వర్గాలుగ విడిపోతుంది. జాతీయ సంస్థ అని చెప్పుకుంటున్న కాంగ్రెసుకు అదేమంత సంతోషించవలసిన విషయం కాదు.

కమ్యూనిస్టుపార్టీ సమస్యను గురించికూడా చర్చించిందట. కాని, అంతకుముందే వర్కింగు కమిటీనాయకులుబహిరంగసభల్లోకమ్యూనిస్టులపైదుమ్మెత్తిపోయనారంభించారు. ఇది కాంగ్రెసు యొక్క ప్రధానకార్యక్రమమైనట్లు దాడి సాగిస్తున్నారు. ఈసని ప్రారంభించేముందు కమ్యూనిస్టులు చెప్పదలచుకున్న దేదో వినాలి — అన్న వినయమే వారి కక్కరలేక పోయింది. కాంగ్రెసులో క్రిమశిక్షకు సంబంధించిన సమస్యగానే దీనిని పరిగణిస్తున్నారు. రాజకీయ సమస్యగా దీనిని తీసుకొని, ధైర్యంగా ఎదుర్కొగల సాహసం కాంగ్రెసు నాయకవర్గానికి లేదు. ఆలాచేస్తే, ఇదెంత గడ్డుసమస్యగా పరిణమిస్తుందో, దానితో మరెన్ని చిక్కు సమస్యలు బయలుదేరుతాయో - వారికి బాగా తెలుసు. అందుకే క్రిమశిక్షకు సంబంధించిన సమస్యగానే కొట్టిపారేయాలని చూస్తున్నారు.

పర్యాలోకన

ఈ నాయకవర్గం కాంగ్రెసును ఎటుతీసుకు పోతూంది? వీరుచేసిన తీర్మానాల పర్యవసానం ఏమి కానుంది?

ప్రజలు, ప్రభుత్వం, లీగు, కమ్యూనిస్టులు - వీరిపట్ల వర్కింగ్ కమిటీ వెల్లడించిన దృక్పథం ఇది :

ప్రజలపట్ల — వెంటనే స్వాతంత్రం కావాలంటే, కాంగ్రెసుకి వోటుచేయండి: అంతిమ పోరాటానికి తయారుకండి. ఈ వివాదం మీద ప్రజల్ని ఆవేశ పరవశుల్ని చేసి, ఉర్రూతలూగించడానికి 'ఆగస్టు విప్లవం' మీద చిలవలు పలవలతో గంభీరోపన్యాసాలు దంచేస్తారు.

ప్రభుత్వంపట్ల — మమ్మల్ని మళ్ళీ మోసం చేయకండి. ఈసారి మేము ఖచ్చితంగా చెబుతున్నాం : మాకు సంపూర్ణస్వాతంత్ర్యం కావాలి; మేం దాన్ని సాధించి తీరుతాము. తెలిసిందా? కాని మీప్లానేమిటో మొదట చూడనివ్వండి.

లీగుపట్ల — ఇక మీతో రాయబారాల మాట మరిలేదు. మీకు నిజంగా పరిష్కారం కావాలంటే, స్వయం నిర్ణయాధికారం కావాలంటే, మీ సూచనలేమిటో ముందుగా అక్కడ పెట్టండి - ఆతరువాత మేము ఆలోచిస్తాము.

కమ్యూనిస్టులపట్ల — మీరు దేశద్రోహులు - అందుకు సందేహంలేదు. కాని మిమ్మల్ని కాల్చిచంపలేండి; దానికిబదులు మాశైదులో ఉండడానికి ఒప్పుకుంటారా ? (కార్యనిర్వాహకవర్గ సభ్యులుగా ఎన్నుకోబడే హక్కు లేకుండా, సాధారణ సభ్యులుగానే పడిఉండమంటే అర్థం ఇంతే.)

సీటిలో ప్రభుత్వంపట్ల వీరు చూపిన ధోరణిలో కొత్తఏమీలేదు. కాని తక్కిన వారి విషయంలో చూపిన దృక్పథం అనర్థదాయకంగా మారింది.

దీనినిచూచి ఇతరదేశాల్లోని ప్రజాస్వామికవాదులు ఆశ్చర్యపోయి యిలా అడుగుతారు - కాంగ్రెసులో నెహ్రూవంటివారు, ఇతర అభివృద్ధికాముకులు యేమయారు?

కాంగ్రెసుపట్ల తమకుండిన అపోహలన్నీ యదార్థాలే అని లీగువారు అనుకుంటారు. కాంగ్రెసులోఉన్న ముస్లింలు ఇంకా ఎక్కువమంది లీగులో చేరుతారు, లేకపోతే, ముస్లింలలోవారికి స్థానమేలేకుండా పోతుంది.

ఆయాఉద్యమాల్లో సంఘటితమైన కార్మిక కర్షకులు ఏమంటారు? "కాంగ్రెసునుండి మా నాయకులను దూరం చేస్తున్నారు. కార్మిక సంఘ సేవకులను ఆయాచోట్ల స్థానిక కాంగ్రెసువాదులు పట్టుకు కొడుతున్నారు కూడా ! ఇలాంటి కాంగ్రెసు మాకేమి మేలు చేస్తుంది?" అని నిరాశ చేసుకుంటారు. కాంగ్రెసు 'బురఖా' తొడుగుకున్న తిండి దొంగల్ని, బట్ట దొంగల్ని వేలెత్తి చూపిస్తారు. అలాంటివారి నాయకత్వంకింద జాతిజీవనం ఏం కావాలి? అని అడుగుతారు.

ఇక విదేశీయ ప్రభుత్వమా - అంతా తాము కోరినట్లే జరిగిపోతున్నందుకు ముసిముసి నవ్వులు నవ్వుకుంటారు.

గ్రాండీ బిడ్లు ఖాళీచేసేస్తూ మన పరిపాలకులు ఈ తీర్మానాలను గురించి ఏవిధంగా చర్చిస్తుంటారో ఊహించవచ్చు.

"కాంగ్రెసుబెదరింపులనుచూచి మనమేమీ గాభరాపడ నక్కర్లేదు. ప్రస్తుతం కాంగ్రెసు మనమీద తప్ప మిగతావారందరిమీద దాడి సాగిస్తూంది ; లీగు పనీ, కమ్యూనిస్టులపనీ మొదట చూసుకోనీ - హ....హ్హా....హ్హో!.... గాభరా పడొద్దు. 'క్విట్ ఇండియా' గతి మనకు లేదు. ఎంతకాలం ఈ భారతీయులు తమలో తాము పొట్లుకుడుచ్చుకోలేరో - అంతకాలం కాలుమీద కాలువేసుకొని, హాయిగా కూర్చోడం ఖాయం. మన పని అంతేలిక - తెలుసునా !"

గమనిక

ఆంధ్ర ప్రజానాట్యమండలి

కృష్ణాదళం వారిచే

1—10—45 సోమవారం
బందరు, బృందావన హాలులో
3—10—45 బుధవారం
బెజవాడ, దుర్గాకళామందిరంలో
(27—9—45 వ గాదు.)

" ముందడుగు "

అను సాంఘిక నాటకం ప్రదర్శించబడును.

Editor : M. Chandrasekhara Rao, Printed and Published by Katragadda Rajagopala Rao at Prajasakti Press, Governorpet - Bezwada-

END OF ISSUE